# BROWN BOOK

## Damage Book

UNIVERSAL LIBRARY

OU_204937

UNIVERSAL LIBRARY

# అప్పుడు

## మోలియర్

భమిడిపాటి కామేశ్వరరావు.

1941

అన్ని స్వామ్యములును గ్రంథకర్తవి.

రెండవ ముద్రణము—(1000)_జూలై 1941.

శ్రీ చింతామణి ప్రెస్, రాజమంద్రి.

# తప్పనిసరి

["మోలియర్" రచించిన ప్రహసనాలలో ఒక ప్రహసనానికి ఇది అనుసరణం, చాలభాగం అనువాదం. ఇది 17–8–30 తారీఖున, ఆర్ట్సుకాలేజీలో, ఒక సమావేశ సందర్భంలో మొదటిసారి ప్రదర్శించారు]

పాత్రలు.

1. శానయ్య—తప్పనిసరి వైద్యుడు
2. వనమయ్య—మధ్యవర్తి
3. జాలయ్య—గృహస్థు
4. చలమయ్య } జాలయ్య నౌకర్లు
5. చింతయ్య }
6. శాస్త్రి—లలితకి ప్రియుడు
7. మరకమ్మ—శానయ్య భార్య
8. లలిత—జాలయ్య కూతురు

పాత్రధారులు.

1. శానయ్య—పాలగుమ్మి వీరభద్రేశ్వరరావు
2. వనమయ్య—మంగిపూడి మందేశ్వరరావు
3. జాలయ్య—ఆచంట వెంకటసుబ్బారాయుడు
4. చలమయ్య—దుగ్గిరాల సత్యనారాయణరావు
5. చింతయ్య—పుచ్చా పూర్ణానందం
6. శాస్త్రి—టి. వి. చలపతిరావు
7. మరకమ్మ—మద్దూరి శ్రీరామమూర్తి
8. లలిత—టి. వి. కృష్ణరావు

## 1వ రంగం

[శానయ్య మాగన్నలు గంగమ్మగారింటికి సబ్బాలాంతలో గావాలి]

శానయ్య— తెలిసిందా! నువ్వసలు అల్లాంటివి చేయక్! అసలు తెలిసింది [illegible] నువ్వు, [illegible] నువ్వు.

మాగన్న— [illegible] తున్నాను. నాయిష్టం వచ్చి నట్టు నువ్వుండాలి. [illegible] నేను [illegible] గుంటాను నీ గాలు [illegible].

శా— [illegible]! పెళ్ళాం [illegible] దాన్ని [illegible] ఉండడంలో ఎంత బాధ పెట్టిస్తావా! అందుకే నే చెప్తున్నాను— స్త్రీ అనే టువంటి శక్తి కంటు నాకిన్ని [illegible] అని!

మా— పెద్దమనిషిలా మాటలు పట్టుగుని ఈ విస్తర్లని ఏం ఊ[illegible]తున్నావండీ!

శా— [illegible]! ఇంక మాట్లాడకేం! రోజులు రాగుం డక వర్తమానకాలంలో కష్టాలు కొట్టుకుంటే ఏమన్నాను! ఈ ప్రస్తుతం కష్టాలు కొట్టుకున్నాళ్ళల్లో, ఈ భూప్రపంచంలో నాతో సరిసమానంగా దేన్ని గురించి అయినా సరే వాదించ గల చవటనిగాని, నాకున్నట్టి ఒక గొప్ప గాయకుడి దగ్గర ఆ నేళ్ళపాటు శృతివేసిన సన్యాసినిగాని, మాటలు ఇంకా రాకుండానే సంస్కృతం యూపత్తు అప్పగించగల దద్దమ్మనిగాని, చూపించు! సవాల్! సింహాసనం మీద చెయ్యి!

మ—ఇదేం పోరంబోకమ్మా! ఏదేనా నాట్యమేనా!

శా—ఓసి నీకు నాట్యంలాగానా! ముగకమ్మ ప్రపంచ పహోంతం పచ్చిస్‌గా ఉందే!

మ—'పతి' అని నేను పిల్చుకు ఒప్పుకున్నాక, ఎంతో సొమ్ము గడించాడు!

శా—ఆ! నా నాశనం కోసం నాచేత ఒప్పించిన ముసిలివాడు ఎంత నాశనం చేశాడు!

మ—పిచ్చి గాలి మాటలు నువ్వేలా ఎందుకు కేకలేస్తావు! నేను పెళ్ళిగా ఏర్పాటుచేశాను నువ్వు ఈ పరమేశ్వరుడికి ఆనవరతం పాదసేవ చేయాలనే! నాసంటికి పెద్దనికి భర్తగా ఉండటందుకు నీకు ఇంత ఎక్కడేనా ఉందేడి సంగీ అసలు! ఆలోచించి చూసుకో!

శా—అవును, మమ్మా, నువ్వన్నట్టు! నువ్వు నాకు ఎక్కడలేని గౌరవం తెప్పించావు! పెళ్ళినాడే నాకు కనువు నిండిపోయింది. అయ్యో! బతుకు! నన్నెట్ల కదపకు, ఈమాటా ఆమాటా చేగచ్చు! మరి...

మ—మరి! ఏమిటి నువ్వనబోయేది!

శా—చాలిస్తూ! ఆగు. నాకు తెలిసిందేదో నాకు తెలుసు. నేనక నువ్వు చేసిన పూర్వ ఫలమే నేను నీకు పట్టుపడడం.

మ—నువ్వు నాకు దొరకడం నా అదృష్టం పండడం

వల్లా ? నీ పిండం! చిప్పా దొప్పా చేతికి తెచ్చావ్, పోకిరిపి, దగాకోరువి, లుచ్ఛావి, నా ఆస్తి యావత్తూ తినేశావ్!

శా—శుద్ధ అబద్ధం, శుద్ధ అబద్ధం. నీ ఆస్తి తిన్లేదు. ఇది చేశాను. (బొటనవేలు నోటికేసి చూపిస్తాడు.)

మ—ఇంతింత చొప్పునే అమ్మకానికిపెట్టి ఇల్లంతా ఓకడకి తెచ్చావ్!

శా—దానినే ఉన్నదాల్లో సద్దుకోడం అంటారు.

మ—చెప్పుకుంటే సిగ్గు, (హవ్వ) పడుకునే మంచం కుక్కీకూడా అమ్మేశావ్!

శా—పోనీ, నువ్వు పెందరాళే లేవచ్చు!

మ—చివరికి కొంపలో పూచిక పుడకం తేనా లేకుండా చేసి,...

శా—పోనీ, ఎక్కడికేనా వెళ్ళడానికీ దానికి తేలిగ్గా ఉంటుంది!

మ—అహోరాత్రాలు తెగతాగుడు, ఏకజూదం!

శా—విచారం అనేది మనస్సుకి తెలియకుండాను!

మ—ఇంట్లో ఎటుచూసినా పిల్లలుగదా, ఏమిటిదరి? వీళ్లని ఏం జెయ్యను!

శా—ఆలోచనెందుకు, ఏదో ఓటిచెయ్!

మ—నెత్తిమీద నలుగురు పిల్లలున్నారు!

శా—దింపి నేలమీద నుంచోపెట్టు, పోనీ!

మ—అస్తమానం వాళ్లు అన్నంకోసం రాగాలే!

శా—అన్నం అడిగినప్పుడల్లా అట్టుతిరగేస్తూండు. అదిగో పొన్నుకర్ర. ముందు నేను పూర్తిగా తినేసి తాగేసిన తరవాత, మిగిలిందాల్లో మీాగడున్నానగే, అంతా జుట్టువలిసిందే, నే వద్దన్నానా?

మ—కాలం ఎప్పుడూ ఓమోస్తరుగానే ఉండదోయ్ తాగుబోతు సన్యాసి!

శా—ఒసేవ్, పెళ్ళాం, నువ్వు కొంచెం జోరుతగ్గాలి; తగ్గించు.

మ—నీదుశ్చేష్టలూ దౌర్జన్యాలూ నేను పడాలనా, నీ మాట !

శా—కోపం ఆట్టే ముదరనీయకు, ప్రేయసీ!

మ—నీ ధర్మం నువ్వు ఆచరించడం లేదు. నీకు స్మారకం లేదు. నిన్ను స్నృహలోకి దింపడం నాకు తెలియదనే నీఊహా?

శా—ప్రియభార్యా! నాకూ కోపం అనేది ఉండక పోదు, దాన్ని తగలెయ్యా! పైపెచ్చు, జబ్బ మొల్తిరిగి ఉంది.

మ—ఈ బెదిరింపులు ఎరుగుదుం!

శా—ఓసి చిట్టిపొట్టీ! చిలకలకొలికీ! నీపీపు చిటచిట లాడుతోందా?

మ—నువ్వెంత నాకు ఇమ్మన్నా భయంలేదు. కల బడుతుందిగా!

శా—హో ప్రియురాలా, అంగాంగి! డబ్బులు నానాయిస్తా. అల్లాంటి నా డబ్బుల ముమ్మత్తిలిని నాకు ఋణపడి ఉండాలనా నీ తలంపా!

మ—ఈ మాటలకి నేను లొంగిపోతాననా?

శా—నా కోర్కెలు తీర్చవే సుందరీ! నీ సౌందర్యమనే పక్వఫలాన్ని ప్రసాదించి నాకు ప్రాణం పోయ్?

మ—ఎవరైనా వస్తారు!

శా—కొంటాను!

మ—నరకం వస్తుంది!

శా—చావుకైనా సిద్ధమేను!

మ—నిద్ర రాదు!

శా—చితక్కొట్టేస్తాను గనక!

మ—నా మిత్రద్రోహం, దాబుర్రా, దొంగాకోరు, పరకపందా! అఘాంద్రా! ఛీ! తప్పిదారి!

శా—అయితే నీకు కావాలి (కర్రతో పళ్ళూడ్చి కొట్తాడు.)

మ—(గోలపెడుతూ) అమ్మో! అమ్మో!

శా—నాలాంటి నిప్పుడానికి గత్యంతరం లేకపోతే చావనా మరి!

(చెయ్యిచాచి, ఆగమని సంజ్ఞచేస్తూ వనమయ్యవస్తాడు)

వనమయ్య—ఆగాగు! తప్పు! తప్పు! ఉండాలి! మనిషివా దున్నపోతువా? ఎవడు చెప్పాడయ్యా నీకు? ఎవడేనా నవ్విపోయేదు గనక. సిగ్గు! ఛీ! ఛీ! ఇల్లాంటయ్యా పెళ్ళాన్ని చావగొట్టడం!

మ—(నెమ్మదిగా చేతులు కట్టుకుని, నిదానించి, పక్క చూపులు చూసి, వనమయ్యని చూసి, నవ్వి, నమస్కరించి, చివరకి అన్నట్టు ఒక్క చెంపకాయ వేసి)

ఒక వేళ నువ్వు కొట్టుకుంటుంటే, ఇంకోసారి నేనే ప్రార్థించి ఉంటే అప్పుడు? అప్పుడేమంటావు, నా నాయనా!

వన—(తెలివి తెచ్చుకుంటూ) ఓహో! అల్లా అయితే మంచిదే, ముహూర్తం కుదిరింది!

మ—ఇక్కడ కూడా సిగ్గేనా మాయా?

వన—లేదండీ, బుద్ధి తక్కువ నాది.

మ—హెచ్చుతగ్గు నాజమ్మలాగ, నేను చెయ్యిచ్చాను, మొగుళ్లు పెళ్ళాలని ఇష్టం వచ్చినట్టు చావకొట్టుకో కుండా!

వన—నేను నిష్క్రమిస్తానులే, అమ్మా!

మ—నీ సమాధానం ఏమిటో చెబుతారా?

వన—సమాధానం ఏముంది ఇహా, నా ప్రార్థం.

మ—పానకంలో పుడకలా అడ్డొచ్చావుగాని, నీకు మాక్కామిటిల్లా రావడానికి?

వస—ఏమీ లేదు.

మ—ఈ పాటి నీ పని నువ్వుచూసుకో.

వస—ఇంకేముంది మాట్లాడానికి.

మ—నేను దెబ్బలుతింటాను. నాయిష్టం. (అని మీద మీదికి వస్తుంది)

వస—నిక్షేపంలా ఉందమ్మా. తిను.

మ—అల్లాంటప్పుడు నీకేం నెప్పి?

వస—నిజమే నమ్మా.

మ—అనవసరపు సందర్భాల్లో ఎన్నడూ ఇల్లావచ్చి పడకు మొద్దు మొద్దు స్వరూపం!

(అని మళ్ళీ ఇంకోటి దవడమీద తగిలిస్తుంది. అతడు శానయ్యదగ్గరికి వెడతాడు)

వస—ఏమండోయ్!

శా—ఛీ అవతలకి పో.

వస—మరేం!

శా—ఓయ్! పోరా

వస—ఒక్కమాట

శా—ఒక్క దెబ్బ (అని విసిగెత్తి చివరకి నవమయ్యని కర్రతో ఒక్కటేస్తాడు.)

వన—(దణ్ణంపెడుతూ) బాబూ! మనస్సాక్షిగా కోరుతున్నాను, నా అపరాధం క్షమించు. కానీ, నీభార్యని ఇంకా చావగొట్టి చెవులుముయ్, కావలిస్తే నేనుకూడా ఓభుజం వేస్తాను.

శా—అక్కర్లేదు.

వన—(దీర్ఘంగా) అబ్బా! అది మళ్లీవల్లకాదేం!

శా—నాయిష్టం వస్తే నే కొడతాను. నా యిష్టంకానప్పుడు నేనుకొట్టను.

వన—బాగుంది, నాయనా, బాగుంది.

శా—అది నాపెళ్లాం. అవునా? లేక పోతే, నీ పెళ్లామా?

వన—అబ్బే! ఛ ఛ! నిస్సందేహంగా! ఇదోటా?

శా—నన్ను అంతుపెట్టడానికి నువ్వెవడవ్!

వన—అలాగేమరి!

శా—నీసాయం నాక్కొద్దు.

వన—మాభాగే, అల్లానే కానీ.

శా—ఇంకోళ్ళ వ్యాపారంలో ఎప్పుడూ ఇల్లా లబుంగున జొరబడకు.

వన—చిత్తం.

శా—ఈపాటి దయచెయ్ మరి.

(అని కర్రతో వేస్తాడు. తిరిగి పెళ్లాందగ్గిరికివచ్చి చెయ్యి పట్టుకో

బోతాడు.) ఇకచాలుగాని, సంధిచేసుగుందాం. ఒసే! ఓ ముగ్గిల్లా పారెయ్! ప్రియే! ఆటాపీటా చిల్లంగోన!

మ—నిజమేపాపం. సంధి చేసుగోవలిసిందే. చావగొడుతున్నాడుగనక!

శా—దానికేమిటి పోదూ! ఏవీ, చేతులు!

మ—నేను ఇవ్వను.

శా—ఇవ్వవ్?

మ—ఇవ్వను.

శా—నా చక్కరబొమ్మా!

మ—అయినాసరే, ఇవ్వను.

శా—అబ్బ! రమ్మంటేనూ!

మ—ఒక్క నాటికి ఇవ్వను.

శా—ఇయ్యి. ఒకటోసార్, రెండోసార్...ఏం? మూడోసార....గోబుడ్సి! (అని కళ్ళుచేత్తో మూసుకుంటాడు.)

మ—నేనివ్వను. నాకు కోపంగా ఉండాలనుంది.

శా—అబ్బ, గద్దూ! ఆటలో అరిటిపండు. రా! రావే!

మ—పోదూ!

శా—చేతులు ఇమ్మంటూంటే!

మ—నన్ను పెట్టినయాతనకి!

శా——సరేనే. అంతమట్టుకు వస్తే, కోరుతున్నాను. క్షమించు, చెయ్యి ఏదీ!

మ——సరే. క్షమించాను. (తనలో) ఇంతకి ఇంతా ముట్టచెప్పి తీరాలి.

శా——ఇది ఓలెక్కకేం నేస్తాదాన! ఇవి స్వల్పాలు. అడపాతడపా కర్రదెబ్బలు పడుతూంటేనే గాని, జనానికి అన్యోన్యప్రేమ అతిశయించదు. మరి వెడతా! ఈవేళ అడివి యావత్తూ మనింటోనే ఉంటుంది. (ఎడమకి వెడతాడు.)

మ——(ఎడమవేపుకే తిరిగిఉండి వెనక్కి నడుస్తుంది. కుడివేపుకి ముఖంపెట్టి వెనక్కినడుస్తూ చలమయ్య, చింతయ్యలు ఉంటారు. మరకమ్మ వారిని తాకి)

మ——క్షమించాలి. ఏదో పరధ్యానంగా ఉన్నాను. ఓవిషయంగురించి తలకాయ బద్దలుకొట్టుకుంటున్నాను.

చల——మాగోడవ మాది. మేమూ ఓవిషయంగురించి బుర్రకాయ బద్దలు చేసుగుంటున్నాం. అది రైటైతే, ఎంతేనా ఉంది బహుమతీ!

మ——నాకేమన్నా తెలుస్తుందేమో చెబుతారా?

చల——చెప్పకేం, వినండి. మీకు తెలియచ్చుకూడాను. మాకు, మాంచి తెలివిగల డాక్టరు కావలిసొచ్చాడు. మా యజమాని కూతురికి నోరు పడిపోయింది. వైద్యులంతా చూడ్డం, మందులన్నీ పొయ్యడం, సూదులెట్టి కుట్టడం అన్నీ

అయాయి. జిహ్వారా లేదు. స్పెషలైజ్డ్ న్యాలన్నీ బబ్బున్నాయి గనక ఏదేనా గోసాయి చిట్కావల్ల కుదురుతుందేమో అని చూస్తున్నాం.

మ—(తనలో) మా ఆయనికి బాకీ తీర్చడానికి మంచి ఎత్తు దొరికింది. (పైకి) సరిగ్గా అడగవలసిన మనిషినే అడిగారు. ఈ ప్రాంతాన్నే ఒక అద్భుత ప్రజ్ఞగల డాక్టరు ఉన్నారు. వారు ఏకేసేనాస గే పడతారు.

చల—ఎక్కడున్నారో చెప్పి పుణ్యం కట్టుకుందూ!

మ— ఈపక్క అడివిలో వారిప్పుడు విలాసార్థం లెలగా పుడకలు కొడుతూంటారు.

చల—ఆయన చెట్లకికూడా వైద్యం చేస్తాడుగావున్నా చింతయ్యా!

చిం—మరేగావున్నా, చలమయ్యా! (మరకమ్మతో) అల్లా కొట్టడం ఏమన్నా వనమూలికలకోసమా ఏమిటమ్మా?

మ—అయన చాలా అద్భుతుడు. ఆయనచర్యలసాధారణం, చిత్రం, వికృతంగాకూడా ఉంటాయి. అతను అవకతవకగా వేషంవేస్తాడు, అజ్ఞానం నటిస్తాడు. అనగా జ్ఞానం లేనట్టు ఉంటాడు, భగవంతుడిచ్చిన వైద్యప్రజ్ఞ ఎక్కడో పాతరవేసేసి వచ్చినట్టు కనిపించడం అతనికి సరదా.

చల—గొప్ప వాళ్ళందరికీ ఇదే రోగం ఒక్కొక్కడికి

ఒక్కొక్క వెఱ్ఱి. పాండిత్యం గట్టిపడడానికి వేపకాయంత వెఱ్ఱి కూడా టంకంపడట్టు పడాలి కాబోలు!

మ—ఈయన వెఱ్ఱి ఉందే, అది మీరనుకునే దాని కంటె పెద్దసజు. ఒక్కొక్కప్పుడు మొత్తంగా తన్ని తేనేగాని తనవైద్యప్రజ్ఞ తనే ఒప్పుగోడు. అతడు మంచి వెఱ్ఱికళగా ఉంటే, మీరిద్దరూకూడా చెరో పొన్నుకర్ర పుచ్చుకుని వారిని సున్నం లోకి ఎమికలేకుండా బాజాపడితేగాని, ఆయన మనస్సులో ఉన్నది కక్కడు. ఆయనతో మాకు ఏమనాన్నపనుంటే, మేం అంతే చేస్తూంటాం!

చిం—ఇదేంసరదా, ఎక్కడో చవటరకంలా ఉన్నాడే!

మర—ఏమో! ఉన్నసంగతదీ. ఆసరదా తీరింతర వాత, వైద్యంలో మరి పిడుగు!

చల—అతని పేరు?

మ—శాసయ్య! నల్లటి చొక్కా, తెల్లటిపాగా ఉంటాయి.

చిం—మెట్టుకి గట్టివాడేనా?

మ—మామూలు వైద్యులంతా పెదిమి విరిచి వెళ్ళిం తరవాత, ఒకావిణ్ణి శ్మశానానికి తీసికెళ్ళేదారిలో, ఈయన ఎదురుపడి, ఏదో అరుకు, ఒక్కబొట్టు పెదిమిమీద వేసేసరికి ఆవిడ లేచి గంతులెయ్యడంకూడా మొదలెట్టింది.

చల—ఓరి పిడిముహాం ఈడ్చా! గట్టివాడే!

మ—ఓ పన్నెండేళ్ళ అబ్బాయి గోపరంమీంచి కింద పడి కాళ్ళూ, చేతులూ, నడుమూ, వేళ్ళూ విరుచుకుని ముక్కలయిపోయిన ఒరిమిలాని ఇతడు వెళ్ళి ఏదో తైలం మర్దించుదాం అని సీసా తీస్తూండగానే, ఆ అబ్బాయి అతుక్కుని మన్మథుడులా అయిపోయి, ఆడి పోయాడు.

చల—ఓరి వీణ్ణి తగలెయ్యా!

చిం—వీరు అల్లాఅయితే సకలప్రపంచ రోగనివారకులా!

మ—నిస్సంశయం.

చిం—ఆయనే కావాలి మాకు.

మ—అతని వైద్యకళ రైటు చెయ్యడానికి నేను మీతో చెప్పింది మరవకండి, వెళ్ళండి.

చల—సరేలే. బడితప్రయోగం తప్ప రెండోది అక్కర్లేనప్పుడు మాదే రాజ్యం. సెలవ్ మరి! [మరకమ్మ కుడివేపుకి నిష్క్రమిస్తుంది. చలమయ్య, చింతయ్యలు ఎడమవేపుకి నిష్క్రమించాలి] (తెర)

## 2 వ రం గం

(ఎడమనుంచి శానయ్య న,న,న,న అంటూ రాగం తీస్తూ వచ్చి, గొడ్డలి కింద పడేసి, నుదురుమీద చెమటతుడుచుకుని, కూర్చుని జేబులోంచి సీసా తియ్యబోతాడు. ఎడమనుంచి వచ్చి, చలమయ్య, చింతయ్యలు కుడివేపుకినడిచి, పొంచి చూస్తారు.)

శా—ఈ శ్రమకి ఓచుక్క పడితే గాని కిట్టదు (అని నవ్వు మొహంతో, తల పంకిస్తూ, సీసాని ముద్దులు పెట్టుగుంటూ ఉంటాడు. "ధడవా, వెధవవేషా లేస్తావ్,నాదగ్గిరా!" అంటూ సీసాని నవ్వుతూ కొప్పడతాడు.)

చల—వీడే!

చిం—మొదటే వీడు తగిలాడు మనకి! నయమే!

చల—ఇంకా దగ్గిరికి వెడదాం.

చిం—అదుగో నల్లటి కాళ్ళు, తెల్లటి గాగా! మూడు మూరెడ్లులా వీడే.

(చింతయ్య వెళ్ళి సాష్టాంగ పడతాడు. వాడు సీసా తన్నేరిస్తాడేమో అని శానయ్య తన సీసా అవతలవేపున దాచుగుంటాడు. ఆవేపు కొచ్చి చలమయ్య సాష్టాంగ పడ్తాడు. శానయ్య సీసా కోటులో దాచుగుంటాడు.)

చల—మీ పేరు శానయ్యగారు కాదండీ!

శా—ఏమంటాక్ (అని లేస్తాడు.)

చల—మీ పేరు శానయ్యగారేనా అని.

శా—(వాళ్ళ ముఖాలు పరకాయించి) అవనూ అవును, కానూ కాదు. అతనితో మీ కేంపనో దాన్ని బట్టి ఉంటుంది.

చల—అతనికి మేం గొప్ప ఉపకారం చెయ్యాలి.

శా—అల్లా అయితే, నేనే శానయ్యని.

చల—మిమ్మల్ని కలుసుగోడంవల్ల నేడు సుదినం. మాకు కొంచెం సాయం కావలసి వచ్చాం. మీదగ్గిరికి వస్తే పని జరుగుతుందని విన్నాం.

శా—ప్రస్తుతం నాది కట్టెలవ్యాపారం! స్వల్పం! కట్టెలతో సంబంధించింది ఏదేనా అయితే చూస్తాను.

చల—తమరు కూర్చోండి.

చిం—సావకాశంగా దయచెయ్యండి.

శా—ఏమి పెళ్ళిమర్యాద! (కూర్చుంటాడు.)

చల—మేం మీదగ్గిరికి రావడంలో ఆశ్చర్యంలేదు. జ్ఞానం దగ్గిరికి ప్రపంచం పరుగెడుతుంది. మీ అఖండప్రజ్ఞ గురించి మాకు తెలిసింది.

శా—ఏదేనా సరే, పెళ్ళు వెయ్యడంలో నా అంత ముండావాడు లేడండి, దాపరికం ఎందుకు!

చల—ఆమాట కాదండి, బాబూ.

శా—నేను ఒళ్ళు దాచుకోను, నేను చేసినపని అందరికీ నచ్చుతుంది.

చల—మేం అందుకుగాదు వస్తా (అని చింతయ్యకేసి చూస్తాడు.)

శాన—పైగా నేను పట్టు రూపాయి కిస్తాను.

చల—ఇక ఆమాట అనకండి.

శా—నిజమేనండీ, నేను అంతకి తక్కువ అమ్మను.

చల—మాకూ పరిస్థితులు తెలుసు.

శా—మీకు పరిస్థితులు తెలిస్తే మాత్రం! నేను అమ్మే ధర అంతే.

చల—బాబుగారు పరిహాసాలు ఆడుతున్నారు.

శా—పరిహాసాలా! నేను దమ్మిడీ తగ్గితే అమ్మనే అమ్మను.

చల—విషయం తప్పించి మాట్లాడదాం.

శా—కావలిస్తే మరోచోట కొనుక్కోండి. ఎక్కడ చూసినా కర్రలేగా, ఇప్పుడు!

చల—మహాప్రభూ! ఆ ప్రసంగం చాలు.

శా—ఆఖరికి పోనీ తక్కువయినా సరే, నా కట్టెలు నేను ఛస్తే అమ్మను (అని కోప్పడతాడు.)

చల—ఏడిశారుగాని చెబుదురూ!

శా—అంతా ఇచ్చి తీరాలండీ. నాదేమీ దోపిడీ రకం కాదు.

చల—ఎందుకయ్యా, అవకతవక కోపం! మీవంటివారు, ఎంత ప్రజ్ఞ, ఎంత వైద్యం, ఎంత పని! అంతా మూలపడేస్తున్నారు.

శా—(తనలో) వీడికి మతిలేదు.

చల—మాదగ్గిర దాచకండి.

శా—ఏమిట్రా అదీ!

చం—ఈ బుకాయింపు ఇక్కడ సాగదు. మాకు తెలిసింది సంగతి.

శా—నే నేవ రనుకుంటున్నా(రా, పిచ్చివాళ్లల్లారా!

చల—తమరు గొప్ప వైద్యశిఖామణులు!

శా—ఛీ, పొండి. నేను వెనకా వైద్యుణ్ణి కాను, ఇప్పుడూ కాదు.

చల—(పక్క వాడితో) అదిగోరోయ్ వీడి పైత్యకళ, (పైకి) సత్యం కప్పేట్టకండి బాబూ గ్రంధం చాలామట్టుకి వెడుతుంది.

శా—చాలామట్టుకి అంటే?

చల—మాకే విచారంవేసీపన్ను మేంచేసిందాకా.

శా—మీాపన్ను మీారు చెయ్యండి. ఒట్టు. నేను వైద్యుణ్ణికాను. నాకు వైద్యంఅంటే తెలియదు.

చల—(పక్క వాడితో) వీడికి ఓ మోతాదు ఇవ్వాలి. (పైకి) ఆఖరుసారి అడుగుతున్నాం. ఉన్నసంగతి అనెయ్యండి.

శా—అయ్యలారా, వెర్రెయ్యేల? నేను వైద్యుణ్ణి కాను.

చల—కావూ?

శా—కాను.

చిం—వైద్యుడివేకావూ?

శా—కానయ్యా, మహాప్రభూ!

చల—సరే, నీ రాతంతే.

(వాళ్లిద్దరూ కర్రలుచ్చుగుని అతణ్ణి బజాయిస్తారు.)

శా—అల్లా అయితే సరేరా, మీా మొహాలు మండా, ఆగండిరా! వైద్యుణ్ణే!

చల—మాచేత ఎందు కింత దౌర్జన్యం చేయించడం?

శా—అయితేనూ, మీరందరూ కూడా వెఱ్ఱిపీనుగులులా ఉన్నారేం? నేను వైద్యుణ్ణి అంటారేం.

చిం—మళ్ళీ మొదటికొచ్చావు? వైద్యుడివి కావు?

శా—వైద్యుణ్ణేమిటి మీ పిండాకుడు!

(వాళ్లు మళ్లీ బాత్తారు.)

ఆగండి, బాబులారా ఆగండి. మీ కోరిక ప్రకారం నేను వైద్యుణ్ణి, అస్త్రవైద్యుణ్ణి, శస్త్రవైద్యుణ్ణి, ఇంకా కావలిస్తే భూతవైద్యుణ్ణి. మీ చిత్తం! బుర్ర చితకపొడుస్తూంటే ఎందుకేనా ఒప్పుకోవాలి.

చల—తమరిప్పుడు ప్రజల్లో పడ్డందుకు ఆనంద మవుతోంది.

శా—మీరు నన్ను క్షమించాలి.

చిం—మిమ్మల్ని మేం చావగొట్టినందుకు ఏమీ అనుకోకండి.

శా—సరేగాని, నేను వైద్యుణ్ణా! సందేహం లేదంటారా?

చిం—నిజమేనండి.

శా—నిజంగా!

చల—ముమ్మాటికీ.

శా—నాకే తెలియదే!

చల—మీ అంత వైద్యుడు భూమిమీద లేడు. ఆకాశంలో మనుష్యులే లేరు.

శా—ఆహాహా!

చిం—తమరు చెప్పన్ని రోగాలూ కుదిర్చారు!

శా—(నవ్వుతూ) ఓరి నాయిల్లు బంగారంగానూ!

చల—ఈమధ్య ఒక ఆవిడ చచ్చిపోయిన ఆరుగంట లకి శ్మశానానికి తీసిగెడుతూంటే ఆవిడ పెదిమిమీాద ఒక్క చుక్క వేసి లేవదీశారు.

శా—(ముక్కుమీాద వేలుతో) ఓరి నేచచ్చిపోనూ!

చిం—పన్నెండేళ్ల పిల్లవాడు గోవరం మింంచి పడి ఒళ్ళంతా పొడుం పొడుంకాగా, తైలంరాచి వాడి శరీరం అతికేశారు.

శా—ఓరి నన్ను పాతెయ్యా!

చల—ఇక మాతోరండి. మీరు మొయ్యలేనంత ధనం మీాకొస్తుంది.

శా—నాకు కావలసినంతానా?

చల—ఓ.

శా—అల్లా అయితే నేను గొప్పవైద్యుణ్ణి! (కొంచం నిదానించి, చూపుడు వేలు ఖండించి టప్పు మనిపించి) ఇదంతా లోగడ మరిచాను. ఇప్పుడిప్పుడు స్ఫురణకి వస్తోంది. ఏం జెయ్యాలి ఇప్పుడు? ఎక్కడకు వెళ్లాలి?

చల—మాతో వస్తేనటి, మేమే లాక్కెడతాం. ఓ అమ్మాయికి మాటపోయింది. ఆవిణ్ణి చూడాలి.

శా—నాకిర్మం కాలా, నాంకాగోడవ తెలియదే!

చల—(పక్కవాడితో) వీడికి కాస్త చమత్కరిస్తాం డడం ఇష్టం (పైకి) రండిస్వామీ!

శా—వైద్యుడిముస్తాబు లేందే?

చల—మేం ఇస్తాం నడవండి!

(అంతా కుడివేపుకి నిష్క్రమిస్తారు. శాస్త్రయ్య దర్జాగా, పెద్దపెద్ద అంగలతో, చేతులు ఊగిస్తూ, నిదానంగా ముందు నడుస్తాడు)

## 3వ రంగం

(జాలయ్య ఇల్లు. జాలయ్య ఇటూ అటూ తిరుగుతూ ఉంటాడు. కుడివేపునించి చలమయ్య చింతయ్యలు ధూకుడుగా వస్తారు).

చల—అయ్యా, సిద్ధంగా ఉండండి, డాక్టరుగారు వస్తున్నారు. భూమిమీద అంత గొప్పవాడు లేడు.

చిం—కడం డాక్టర్లు ఇక బల్లలు తీసెయ్యాలండి. ఇతడు చచ్చినవాళ్ళనే లేవదీస్తాడు.

చల—మరేనండి, కానైతే, ఇతగానికి కొద్దిగా పైత్య కళమాత్రం కద్దు.

చిం—అదో టైనూ, పైగా, ఆయన అప్పుడప్పుడు చిన్నచిన్న చమత్కారాలు చూపిస్తారు. అవి చూపించినప్పుడు ఆయన తలకాయలో ఏదో సీల కాస్త వదులైందా అనిపిస్తుంది.

చల—అవి పైమాటలుగాని, పునాగ కట్టుగిట్టం ఆయనికి విశేషంగా ఉందండి. ఆరుగో, వచ్చారు.

(శానయ్య కుడివేపునుంచి వగా వస్తాడు.)

చల—రండి, ఇదే జాలయ్యగారి గృహం. వీరిదే. వీరమ్మాయికే నుస్తీ!

జాల—రండి, రండి, చాలా ఇబ్బందిలో ఉన్నాం.

శా—మాకు తెలుసును. తమరు గోగడ అనేక వైద్యాలు చేసినట్టుకూడా నాకు...

జాల—చిత్రం. తమరు నాతో నేనా మాట్లాడు తూంటా?

శా—అవును.

జాల—నేను వైద్యుణ్ణి కాను.

శా—మీారు వైద్యులు కారూ?

జాల—ఒట్టంటు, కాను.

శాన—నిజంగా?

జాల—నిజంగా నే.

(శానయ్య, కఱ్ఱపుచుకుని జాలయ్యను చావగొడతాడు)

జాల—నీ ముహం తగలెయ్యా! ఇల్లా కొడతాడేం?

శా—ఇప్పుడు వైద్యుడివేనా? ఒప్పుకోవయ్యా, సామీా! నాకుమాత్రం అంతకంటె ఎక్కువ ఘట్టా ఏమి ఏడిసింది?

జాల—(చలమయ్యతో) ఎక్కడో కజ్జాకోరు ఘటాన్ని కొట్టుకొచ్చావేమిరా?

చల—వారికి కొద్దిగా పైత్యకళ ఉన్నసంగతి తమతో ఇప్పుడే మనవిచేశాను.

జాల—నాకు తిక్కను కొచ్చిందంటే పరిగెట్టాలి, వీడూ వీడిపైత్యమూను.

చిం—ఫర్వాలేదండి. వారు ఈ రీతిగానే చమత్కరిస్తూంటారు.

జాల—ఇదా చమత్కారం! వీడి మొకంలా ఉంది.

శా—అయ్యా నేను తమ యెడల మరీ చనువు చూపినందుకు క్షమాపణ వేడుకుంటున్నాను.

జాల—చిత్తం తమ విధేయుణ్ణి.

శా—నాకు చాలా విచారం వేస్తోంది...

జా—ఫర్వాలేదు లెండి.

శా—ఎందుకంటే! తమర్ని చావగొట్టిన గౌరవం నాకు వచ్చినందుకు.

జాల—ప్రాణాపాయం లేదు. దానికేంగాని, మా అమ్మాయికి సుస్తీగా ఉంది.

శా—మీ అమ్మాయికి సుస్తీగా ఉన్నందుకు నేనెంతో ఆనందిస్తున్నాను, ఏమంటే ఆమెను నేను సేవించడానికి వీలు దొరికింది గదా అని. ఆరీతిగానే మీ ఇంటిల్లపాటికీ కూడా చాలా సుస్తీగాఉండి ఉంటే నేను మరీసేవ చెయ్యవచ్చుగదా అని మరీ ఆనందించేవాణ్ణి.

జాల—ఇంత గౌరవానికి నేను అనర్హుణ్ణి.

శా—అయితే మీ అమ్మాయి పేరు?

జాల—లలిత.

శా—పిలవండి.

(జాలయ్య ఎడమవేపుకి వెళ్ళివస్తాడు. వచ్చి సంజ్ఞ చేస్తాడు. వెనకాలే లలిత వస్తుంది.)

శా—ఈవిడకేనా, మూగ?

జాల—మరేనండి. పిల్లగనక పోతే, నేను ఎందులో నేనా పడాలి. ఏక పుత్రిక.

శా—అబ్బే, పోతేఎల్లా? పోవడానికి ఏంలేదే? వైద్యుడొచ్చి మందివ్వందే పోకూడదే మరి!

జాల—కుర్చీలు తెండిరా, చూస్తారేం? తెచ్చివేసి వెళ్ళండి.

(మూడు కుర్చీలువేసి వాళ్ళు వెడతారు.)

శా—(జాలయ్యకీ లలితకీ మధ్య కూర్చుని) రోగి డొక్కురావడంలేదు. మొగాడు శుచిగా ఉంటే ఈ అమ్మాయితో కాలక్షేపం బాగానే చెయ్యొచ్చు మరి!

లలిత—(నవ్వుతుంది)

శా—నేను నిమ్మళంగా మాట్టాడినా వినబడుతోందే! మూగాళ్ళకి వినికిడి ఉండదని పాతవైద్యులంటారు. మధ్య వచ్చిన మూగతనం చెముడు ఉండదని మా మతం.

జా—ఏమైతేం; మట్టుకి పిల్లదానికినవ్వు తెప్పించారు.

శా—మంచిదండీ. వైద్యుడు రోగిని నవ్వించడంకంటే శుభచిహ్నం లేదు. (లలితతో) సంగతేమిటమ్మా? అసలేమిటి? నీకుకలిగే బాధయొక్క స్వభావం ఏమిటి?

లలిత—(నోటికేసీ, గడ్డంకిందా, వేలితోచూపిస్తూ దవడ ఆడిస్తూ) హాం, హీం, హూం, హౌయు, యుఁ

శా—ఏమిటి నువ్వనేదీ!

ల—హాం, హీం, హూం, హౌయు, యుఁ

శా—అంటే?

ల—హాం, హిం, యు, యుఁ

శా—(ఆవిణ్ణి అనుకరిస్తూ) "హాం, హ, యుఁ యుఁ" అనా? పైశాచికభాష వొచ్చినముండావాణ్ణి నాకే తెలియడంలేదు, ఏమిటమ్మా ఈభాషా?

జా—ఇదేనండి దీనికొచ్చిన రోగం. ఇది అమాంతంగా మూగదై ఊరుకుంది. కారణం తెలియకొచ్చింది. అంచేత చెయ్యాదల్చుకున్న పెళ్ళికూడా ఆగిపోయింది.

శా—ఎంచేత?

జా—ఏంచెప్పనూ? కర్మసూత్రం. ఇది ఓణ్ణి కావాలంది. వాడికి సెంటు భూమిలేదు, దమ్మిడీ నిలవలేదు, చిన్నం ఎత్తు మొదడులేదు. అది మానేశాను. మానేసి ఇంకో గొప్పది వరహాలుగాడి సంబంధం రైటువేశాను. ఆపీనుగు ఈమూగది నాకొద్దని కూర్చున్నాడు.

శా—ఆరోజుల్లో ఎవడు, పెళ్లాం మూగకాకూడదని కోరుకునేవాడు! మా ఆవిడికి ఈరోగం వస్తే బతికిపోదును. అదేగనక జరిగితే యుగంతిరిగినా మా ఆవిడికి నుందెయ్యక పోయిఉందును.

జా—మీరు ఇది ఎల్లానేనా కుదర్చాలి.

శా—(చప్పరించి, చిటికివేసి) ఆదుర్దా పడకండి. అయితే ఈఅమ్మాయికి చాలా ఇదిగా ఉంటుందా ఏమిటి ఈరోగంవల్ల?

జా—మరేనండి.

శా—ఉండాలి, ఉంటె మహామంచిదీ. ఈపిల్ల విస్తారం నెప్పులు పడుతూంటుందా?

జా—విస్తారమేనండి.

శా—అదీ మంచిలక్షణమే (లలితకేసితిరిగి) ఏదమ్మా చెయ్యి! (చెయ్యిచూసి కనుబొమ్మలు ఎగరేసి, తలపంకించి, మూలిగి) అల్లాచెప్పూ! ఇదిగో నాడిలో స్పష్టంగాఉంది, ఈ పిల్లమూగదీ! మూగనాడి ఠక్, ఠక్‌మని కొడుతూంటేనే!

జా—మరేనండి. అదేనండి దీనిగాధ మీరు చూస్తూనే కనిపెట్టారు.

శా—ఏమనుకుంటున్నారు మన తడాఖా! మావంటి గొప్పవైద్యులం చూస్తూనే పోలుస్తాం. మరో చవటడాక్టరైతే లేనిపోని రోగాల పేర్లు లక్ష చెప్పి, అవన్నీవచ్చి వంట్లో చిక్కడ్డాయంటారు. మేం ఆదినించీ ఘంటాపథంగా అనేదేమిటంటే, ఈపిల్ల మూగది!

జా—ఆమాటనిజమేగాని, అయ్యా నాకు తెలియక అడుగుతున్నాను! నూంగతనం ఎంచేత వస్తుందంటారు!

శా—అబ్బె, అందులో ఏముందీ! మాటలు పోవడంవల్లే!

జా—అంతే అంటారా! అయితే ఈమాటలు పోతూండడానికి కారణం ఏమిటంటారు?

శా—ఈవిషయంలో మా వైద్యగ్రంథకర్తల అభిప్రాయం ఏమిటంటే, నాలికయొక్క చలనానికి ఏదో అడ్డు కలగడంవల్లనే అని.

జా—నాలికయొక్క చలనానికి అడ్డు ఎందువల్ల కలుగుతుందీ?

శా—కాళిదాసు ఏమన్నాడంటే దీన్నిగురించీ! (ఆగి సకిలించి) అద్భుతంగా బోలెడన్నాడు.

జా—కావును.

శా—అబ్బో! వాడెక్కడండీ! జగత్తుకి నరపడ్డ బుర్ర.

జా—నిశ్చయంగా.

శా—ఇంతా అంతా కాదు. అఖండుడు. సరే మన విషయంలోకి వత్తాం. నాలికయొక్క చలనానికి ఎందుకు అడ్డు తగుల్తుందీ అంటే, సకలరోగకారణ ప్రదేశ... అల్లా చూస్తారేం? మీకు సంస్కృతం వచ్చునా?

జా—ఒక్క ముక్క రాదండీ.

శా—(అమాంతంగా లేచి) సంస్కృతమే రాదూ?

జా—రాదు నాయనా.

శా—(తడుముకుని) సకలరోగ కారణ ప్రదేశజనిత...
కారణం జాగ్రత్తగా వినండి.

జా—చిత్తం.

శా—వాయు—"వాయు" అంటే మా వైద్యంలో
తెలుసునా? "దుర్గంధ భూయిష్ఠవాయు" అన్నమాట.
సకల......దుర్గంధ భూయిష్ఠ వాయు నిశ్వాసతుందిల విసర
సంబులచే......

జా—సంస్కృతం రాకపోవడం ఎంత ప్రారబ్ధం అండీ!

శా—సదరు వాయువులు ఎడమవైపున నున్న పైత్య
కోశము మీదుగా, కుడివేపున ఉండే గుండెకాయను దాటి
పోవును. ఆరసంబులచే ఏర్పడు ఒకానొక తెగులుచే!!! నాలుక
యొక్క చలనము అగును.!!! ఇదీ కారణం! తెలిసిందా?

జా—ఇంతకంటె ఎవరు చెప్పగలరుకాని, గుండెకాయ
కుడివేపనీ, పైత్యకోశం ఎడమ అనీ తమరు సెలవిచ్చినచోట
బోధపడలేదు. మీరు ఓచోటది ఓచోటక పెరాయించారు.

శా—మీరుచెప్పేది పూర్వవైద్యం. మాది పరవై
ద్యం. మేం అంతా మార్చేశాం. కావలిస్తే దాఖలా
చూపిస్తాం.

జా—నేను ఎరగనండీ, క్షమించాలి.

శా—పోనీ అల్లానే క్షమించాను. ఈసంగతులు
మాకు మల్లే ఎల్లా తెలుస్తాయి పాపం మీకు!

జా—అయితే దానికి ఏంచెయ్యాలి?

శా—మందుమాటా!

జా—మ రే.

శా—నా అభిప్రాయం ఏమిటంటే వెళ్ళి ముసుగు పెట్టుకుని పడుకోమనండి. ఇక పథ్యం—రొట్టె బ్రాందీలో నానేసి ఇవ్వండి.

జా—అదెందుకూ!

శా—ఎందుకంటే, వాటి సమ్మేళనంలో వాక్కు జారే లక్షణంఉంది.

జా—నిజమేనండోయ్! ఎవర్రా! చలమయ్యా! రొట్టె నానెయ్యించు.

శా—చిత్తం. సాయంత్రం మళ్ళీవచ్చి చూస్తానండి.

జా—వస్తున్నా. ఒక్క క్షణం ఉండండి. (అని పిల్లకి సంజ్ఞచేసి లోపలికి తీసికెళ్ళి వస్తాడు.)

శా—ఇక నాకు సెలవండి.

జా—ఉండండి మరి.

శా—ఎందు కండోయ్!

జా—ఏదో ఒక్క క్షణం ఫీజు.

శా—(చెయిపడుతూనే) పుచ్చుకోడం నాకు ఎల్లానో ఉంటుంది.

జా—అహా,

శా—వద్దండి!

జా—ఉహూఁ, చెప్తూంటేనూ!

శా—ఫ ఛా!

జా—బతిమాల్తూం టే, ఏమిటండ!

శా—ఊరికే అంటున్నారు.

జా—ఇదిగో నండీః ఊరికే ఏమిటి?

శా—ఏమోనండీ.

జా—అహాఁ

శా—నాకు డబ్బు కాంక్షం లేదండీ.

జా—నాకు తెలియదూ! పదుదుగూ!

శా—(పుచ్చుగుని) ఇందులో దొంగనోట్లూ ఏవి లేకుండా అన్నీ మారేవేనా, వెనక వేపున సంతకంచేసి ఇవ్వండి.

జా—ఎంతమాటా! (అని ఎడమవేపుకి వెళ్లిపోతాడు)

శా—ఇందులో బాగానే కిట్టేటట్టుంది. అయితే ఒకటీ, ఒకవేళ గనకమనం...ఏది...

(కుడివేపునించి కాశీ వస్తాడు)

కా—అయ్యా, తము దర్శనం కోసం నిరీక్షిస్తున్నాను. తమరునాకు కొంతసాయం కటాక్షించాలి.

శా—(దగ్గరికి రమ్మని సంజ్ఞచేసి నాడిచూచి) నీ నాడి బొత్తిగా పాడుగాఉంది.

కా—నా కేమీ సుస్తీగా లేదే? అందుకు కాదు నే వచ్చింది.

శా—నీకు సుస్తీగా లేకపోతే, ఆమాట నాతో ముందే చెప్పి తగులడకపోయావ్, దెయ్యంలాగ?

కా——మీతోటేనండి. సుస్తీలేదు. ఇంకో పనిమీద వచ్చాను. నా పేరు కాశీ అంటారు. ఇప్పుడు మీరు చూపించిన లలితమీద నాకు మోహం. ముసిలాడికి గుండెల్లేవండి. నేను వాళ్ళమ్మాయిని చూడకుండా కట్టుదిట్టం చేశాడు. ఓపన్నాగంలో కనక మీరు నాకు ఆసరాయిస్తే, నాకు సౌఖ్యం ఒళ్లో పడుతుంది.

శా——(కోపం నటిస్తూ) నీ మోహావ్యవహారాల్లో దింపి నా బ్రాహ్మణ్యం(?) కాస్తా తగలేసుగోనా? ఛీ!

కా—బాబూ, గోల చెయ్యకండి. (అని దిక్కులు చూస్తాడు.)

శా— నేను గోల చేస్తానయ్యా! ఏం జేస్తావ్, అతిగడుసు వేషాలూ నువ్వూనూ!

కా—కొంచెం శాంతించండి!

శా—బుద్ధిలేకుండా బయలుదేరి...

కా—నీకు దణ్ణమయ్యా!

శా—ఆడిన ఆటల్లా నీడిదగ్గర సాగుతుందనుకున్నావు గాని మహా!

కా—(డబ్బునంచీ తీస్తాడు) అయ్యా!

శా——యథాశక్తి నీకు సాయం చెయ్యమనా నువ్వనేది? అల్లా బోధపడేటట్టు చెప్పరాదూ? (డబ్బు పుచ్చుగుని) నీమాట కాదు నే నంటా, నీకేం నిక్షేపగాయిడివి. నీకు చేసిన సాయమే సాయంకాని, ఈ ప్రపంచ

చంలో జనంమీద వట్టి పుణ్యానికి అపోహలుపడే డబుక్కు రాయిళ్ళు చాలా ఉన్నారు. నే ఇందాకణ్ణించీ కొప్పడ్డది వాళ్ళని కాని నిన్ను కాదు.

కాశీ—నే నింత చొరవ మీ దగ్గిర చూపించినందుకు క్షమించాలి.

శా—దానికేం గాని ఏమిటి సంగతి!

కా—ఏమీలేదు. ఆపిల్లఉందే లలిత! ఆఅమ్మాయికి మూగా లేదు, వల్లకాదూ లేదు. తనకు నచ్చని పెళ్లి చేస్తారేమో అని గిమ్మిక్కు చేస్తోంది. మనం ఇద్దరం ఓచోటుంటే ఎవరేనా చూసి అనుమానపడతారు. వెడుతూ చెబుతాను రండి, మీరు నాకు చెయ్యవలిసిన ఉపకారం.

శా—అల్లానే, నీ మోహచక్రంలోకి నన్ను లాగేశావు. నావైద్యం ఈమాటు పూర్తిగా ప్రయోగిస్తాను. ఆ అమ్మాయి నీకు అయిపోవాలి. లేకపోతే ఆ అమ్మాయి పనేనా అయిపోవాలి. నడుమరి.

(ఇద్దరూ కుడివేపుకి వెడతారు.)

## 4 వ రంగం

(ఎడమవేపునుంచి జాలయ్యా వస్తాడు.)

జా—ఆ వైద్యుడు పీనుగు తుపాకికి అందకుండా పోయాడు. రోగం చూడ్డోస్తే ముదిరింది. నువ్వు నడుస్తానంటావ్. నిమ్మళంగా రా! నడవేలేవే అంటే వినవాయిరి!

(అని వెనక్కి తిరుగుతాడు. లలితవచ్చి ఒక అంగవేసి కింద పడిపోతుంది. సభవారికేసి తలకాయ పడేటట్టు పడాలి)

జా—నే చెప్పలా! వద్దంటే కాస్త నా గణ్యత ఉ చాలా? ఇప్పుడు ఏగోతులో దిగను?

[కుడివేపునించి శానయ్య, కాశీ (కంపౌండరు వేషంలో) వస్తారు.]

జా—మీకోసమే నేను ఇదవుతూంటా!

శా—నేను తోటలో అడుగుతుంటున్నానులెండి... ఆ అమ్మాయి ఎల్లా ఉన్నట్టు?

జా—మీ మందుతో అసలు చెడి మరీ పాడుగా ఉంది.

శా—ఇంకేం! బాగుపడబోయే టప్పుడు స్థితి అల్లానే ఉంటుంది.

జా—కాని ఈలోపల అంతా చల్లారేటట్టుంది.

శా—ఫర్వాలేదు. నాదగ్గిర సర్వాన్నీ జయించే కుప్పెలున్నాయి. ఈ అమ్మాయి మృత్యుముఖాన్ని ఎప్పుడు పడుతుందా, నేను నా అపూర్వౌషధాలు ఎప్పుడు వాడదామా అని చూస్తున్నాను.

జా—(కాశీకేసి చూసి) ఈయన కేంపని!

శా—వీరు మాదగ్గిర కంపౌండరు.

జా—ఏమిటీ!

శా—మాదగ్గిరా...

జా—ఊఁ

శా—మందులు తయారుచేసి యిచ్చే కంపౌండరు!

జా—అదా. కంపౌండరా?

శా—మరే, మీ అమ్మాయిని గురించే తరిఖీదు చేశాను.

సరేగాని, కంపౌండరుగారూ, మీరు వెళ్ళి ఆ అమ్మాయి నాడి చూసి [illegible] గురించి నేను తర్వాత మిమ్మల్ని అడిగినప్పుడు చెప్పాలి!

(శాస్త్రులుగారి దగ్గరికి వెళుతూంటే [illegible] మొరాయిస్తాడు. శాస్త్రయ్య జాలయ్యని కుడిపక్కకి తిప్పి గట్టిగా, అప్పక్కకే అతని చేత మొహం పెట్టించి, తను ఎడమకి తిరిగి ఉంటాడు. జాలయ్య వెనక్కి తిరిగి చూడడానికి యత్నించినప్పుడు. చెయ్యి అడ్డెట్టి, అతడు మెదలిప్పడానికి వీలులేకుండా చేస్తాడు. ఈరీతిగా మాట్లాడుతాడు)

శా—అయ్యా, వైద్యప్రపంచంలో "మొగాళ్ళకి రోగం కుదర్చడంకంటె ఆడాళ్ళకి రోగం కుదర్చడం తేలికేనా!" అనే ప్రశ్న చిరకాలం నించి ఉంది. ఈవిషయం జాగ్రత్తగా వినండి, కొందరు అవునన్నారు, కొందరు కాదన్నారు. నేను మాత్రం అవునూ, కాదూ రెండూ కాదూ అన్నాను.

జా—అంటే

శా—స్త్రీలయొక్క సహజతత్వంలో ఉండే తాను సరసగుణ వైషమ్యంవల్ల వారి భౌతికప్రేమ ఆత్మశక్తిని జయిస్తుంది. అంచేత అభిప్రాయాల్లో భేదాలు...

ల—(కాశీతో) నా మనస్సు నేను ఎన్నటికీ మార్చుకోను.

జా—మా అమ్మాయి మాట్లాడుతోంది! ఓరి దీని తస్సలయ్యదూ! వందెంతగొప్పదో! బలేవైద్యుడి వయ్యా! ఈ అద్భుత వైద్యం మీరు చేసినందుకు మీకు ఎంత ఋణపడ్డానండీ, ఎల్లా నేను ఋణవిముక్తుణ్ణి అవడం?

శా—(టోపీ తీసి విసురుగుంటూ, ఇటూ అటూ పచారుచేస్తూ) అబ్బా, నిజంగా, ఈరోగం గురించి మాచెడ్డ తిప్పలు పడ్డానండీ!

ల—అవును నాన్నా, మాట వచ్చింది. అందుకనే చెబుతున్నాను. నాకు కాశీ తప్ప మరోడు వద్దు. ఆ వరహాలు గాడు అసలు వద్దూ!

జా—మరి?

ల—నేను నిశ్చయించుగుంటే అంతే. తిరుగు లేదు.

జా—ఏమిటి!

ల—గొప్ప సవబులు నువ్వు లక్ష చెప్పు. అవన్నీ వ్యర్థం.

జా—ఒక వేళ?

ల—వాకు నచ్చనివాణ్ణి నేను కట్టుకోవాలని తండ్రి చెబితే మాత్రం! ఆమాట తోసెయ్యవలిసిందే! నీ ప్రయత్నం కల్లవాక్తే. నిర్బంధానికి నా మనస్సు లొంగదు.

జా—వాడూ!

ల—లేకపోతే సన్యసిస్తాను.

జా—అయితే?

ల—(పెద్ద కేకలేస్తూ) అయితే లేదు, గియితే లేదు, లాభంలేదు. వాక్కు. దండగ. నాయిష్టం. అంతే.

జా—ఆఁ, ఆఁ, ఏమిటా వాగ్ధోరణి! కొట్టుకు పోయేట్టున్నాం మే అంతా! (శాసయ్యతో) మహానుభావా, దీన్ని మళ్ళీ వెనకటి మూగదాన్ని చేసేద్దురూ!

శా—అది నాతరంగాదు. కాని మీామాట కొట్టెయ్య కూడదు గనక, మీాకు చెముడు రావడానికి మంచిమందు ఇవ్వగలను.

జా—సంతోషించాం. (లలితతో) నీకు తెలుసునా, సాయంత్రమే నిన్ను.

ల—ఊఁ, నీమాటలవల్ల నేను తిరగను!

జా—ఈసాయంత్రమే, నిన్ను వరహాలుకిచ్చి ముడిపెట్టేది (వెళ్ళబోతాడు.)

ల—ఆ. అంతకంటే మృత్యువుని పెళ్ళాడతా.

శా—ఆగండి వెళ్ళిపోకండి. ఈ వ్యాపారంలో కూడా

మాకు తరుణం ఇవ్వాలి. ఈరోగమూ నాకు తెలుసు, అందుకు మందూ ఉంది.

జా—అయితే మీరు మానసిక రోగాలు కూడా లాగేస్తారా ఏమిటి?

శా—ఒక దెబ్బని. అన్నింటికీ ఉన్నాయి నాదగ్గిర మందులు. ఈరోగానికి మందెయ్యడం మరెవరూకాదు మా కంపౌండరే

(కాశీతో) మాటయ్యా! ఈ అమ్మాయికి కాశీ మీాద ప్రేమ. తండ్రిగారికి ఆ సంగతి పడదు. రసాలు ఇక తీవ్రం అవుతాయి. కాలయాపన పనికిరాదు. నాకు ఒకటే మందు తోస్తోంది. ఒక అవున్ను పలాయన ద్రావకం మోతాదులో, కాస్తంత కళ్యాణమాత్రకూడా మిళాయించెయ్యి. ఆమోతాదు పుచ్చుకోడానికి ఆ అమ్మాయి పేచీపెడుతుంది. ఈ విషయం లో ప్రవీణుడివేగా! అందుచేత ఆ అమ్మాయిచేత ఎల్లానో ఒప్పించి పని జరిగేటట్టు చేసుగునే పూచీ నీది. వెళ్ళు.

(ఎడమవేపుకి కాశీవెడతాడు. వెనకాలే లలిత
వెళ్ళిపోతుంది)

జా—మీా రేదో మందులు చెప్పారు, ఏంమందు లవీ? నేను పుట్టిన తరువాత అవి విన్నేలేదే?

శా—అవి మరీ అర్జెంటు వ్యాపారాల్లో వాడే బాపతు లెండి.

జా—ఇందాకట్నించీ, చూశారుగా మా అమ్మాయి పెంకితనం ?

శా—ఆడపిల్లలు అప్పుడప్పుడు మా చెడ్డ పెంకిగానే ఉంటారు.

జా—అరె ఆ శాస్త్రీ అంటే ఎంత ఇదవుతుందో మీ కేం తెలుసు !

శా—యువకులకు రక్తంలో ఉండే ఉత్సాహంవల్ల అల్లాంటివి పుడతాయిలెండి !

జా—ఈ ఉద్రేకం నేను పసికట్టడం తోటే, పిల్లని ఓ గదిలో పెట్టి తాళంవేశాను.

శా—మీరు తెలివిగలవార గనక !

జా—మరి వాళ్ళకి ఉత్తరప్రత్యుత్తరాలు జరక్కుండా బందుచేశాను.

శా—అల్లానే చెయ్యాలి.

జా—ఓర్నీ ఓరు చూసుగోనిస్తే ప్రమాదం జరిగి పోయేదేనా!

శా—సందేహం ఏమిటి ?

జా—మీరెరగరుగానీ, అది వాడితో లేచిపోవడానికి కూడా తగిందిమాత్రం అవును.

శా—మీరు బహుసూక్ష్మబుద్ధితో వర్తించారు.

జా—దాంతో ఎల్లానే నా మాట్లాడాలని వాడి ఏడుపుట. అదీ నాకు తెలిసింది.

శా—అల్లాగా ? అసాధ్యుడే నండోయ్! వీడోవ్ ?

జా—కాని వాడు నెగ్గుతాడనే!

శా—వెఱ్ఱిమాట! మిమ్మల్నే! (చింతయ్య ఎడమ వేపు నుంచి పరుగుపరుగున వస్తాడు).

చిం—బాబూ, కొంప తవ్వింది. లలితమ్మగారు ఆ కాశీగారితో లేచిపోయారుట. ఆవచ్చిన కంపౌండరేట కాశీగారు! ఈ శస్త్రవైద్యుడుగానే ఈ చికిత్స యావత్తూ చేశారు ఇక్కడజే.

జా—హారి! వీడే! ఇల్లా దగాచేస్తావుట్రా, నీవైద్యం తగలెయ్యా! పిలు! పిలు! పోలీసువాణ్ని పిలు. ఓరిలుచ్ఛా! నీకు ఖైదేయిస్తానుండు!

చిం—ఏ మయ్యోయ్! కదిలితే బాగా జరగదు నీకూ నాకూ, జాగ్రత్త.

శా—ఏం జేస్తావ్ ?

జా—నోర్ముయ్! పోలీసుకొట్టుకి నెట్టిస్తాను. చొక్కాచీరి ఎండేయిస్తాను. కొవ్వుతీయిస్తాను.

శా—తీసికెళ్ళడం ఎందుకూ! పోనీ మీరే చావగొట్టండయ్యా.

(కుడివేపునించీ కాశీవస్తాడు, వెనక లలిత వస్తుంది)

కా—అయ్యా, నేను కాశీని. ఇదిగో మీ లలిత. మేం లేచిపోయి పెళ్ళిచేసుగోవాలనుకున్నాం. కాని, లేచిపోవలసిన అవసరం లేకుండా మరో ఘరానా మార్గమే దొరి

కింది. మీ అమ్మాయిని మీరే నాకు ఇవ్వండి. సంగతి ఏమి టంటే. మా పిం తండ్రి పోయాడుట, వారిఆస్తి యావత్తూ నాకు కలిసింది. ఇదిగో ఉత్తరం.

జా—అల్లా చెప్పూ! నేను మొదణ్ణించీ అప్పుడప్పుడు నిన్ను గురించికూడా ఆలోచిస్తూనే ఉండేవాణ్ణిష్మీ! చెప్పద్దూ! సరే, లలితని ఇప్పుడు నీకివ్వడం తప్పనిసరి! డాక్టరుగారూ, ఆట్టే ఇక బెదరకండి!

శా—చిత్రం. మీకూతురు పెళ్ళి మీ ఇష్టప్రకారం కుదరబట్టే నాకు దెబ్బలపెళ్ళి తప్పింది. చింతాకంత దూరంకు పోయింది గాని నావైద్యానికి బలేమంచుపడేది.

(చింతయ్యతో) అయితే సరేగాని, నేను వైద్యుణ్ణని ఎవరయ్యా మీతో చెబుతా?

చిం—ఒక ఆడమనిషి తరవాత, మా చలమయ్య వెళ్ళి కనుక్కుంటే తెలిసింది, నీ భార్యట!

శా—నిజమే! (అని వెళ్ళబోతాడు)

జా—సరేలే! పెళ్ళిభోజనం కానిచ్చుగుని మరీ వెడుదుగాని!

శా—తప్పనిసరిగా! కాని, ఇంట్లో కాలెట్టగానే మా ఆవిడికి దెబ్బలు తప్పనిసరి!...(తెర)...

# వద్దంటే పెళ్ళి

["మోలియర్" చేత రచింపబడినటువంటి ఒక ప్రహసనానికి ఇది యనుసరణం, చాల మట్టుకు అనువాదం. ఈప్రహసనం, 23—8—31 తారీఖున, ఆర్ట్సుకాలేజిలో, బ్రహ్మశ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షత క్రింద జరిగిన సమావేశ సందర్భంలో మొదటసారి ప్రదర్శింపబడింది.]

పాత్రలు.

1. శానయ్య—ధనికుడైన ముసలి పెళ్ళికొడుకు
2. సరయ్య—శానయ్యకి స్నేహితుడు
3. శిఖామణి—వేదాంతి
4. శాంత—పెళ్ళికూతురు
5. చంద్రుడు—శాంతకి ప్రియుడు
6. రాజాలు—శాంత తండ్రి

పాత్రధారులు

1. శానయ్య—దుగ్గిరాల సత్యనారాయణరావు
2. సరయ్య—పుచ్చా పూర్ణానందం
3. శిఖామణి—సోమంచి యజ్ఞన్న శాస్త్రి
4. శాంత—ఐ. భావనాచార్యులు
5. చంద్రుడు—టి. వి. చలపతిరావు
6. రాజాలు—ఉలిమిరి రామేశ్వరరావు

1 వరంగం

[శానయ్య ఇంట్లో వీధిహాలు. కొన్ని కుర్చీలు ఉంటాయి. శానయ్య కుర్చీమీంచి లేచి, కుడివేపుకి తిరిగి]

శా—ఈ తలుపేసుగోండి, ఇక్కడున్నట్టు వస్తాను. ఇల్లుపదిలం. ఇంతలో అపసవ్యాలు ఏమీ జరగనియ్యవద్దు. డబ్బుకి చాటు రోజులు. నాదగ్గిర బాకీ వసూలుచేసుగోడాని కని చెబుతూ కొందరు నాకోసంరావచ్చు. వాళ్ళతోటి, నేను ఊళ్ళోలేననీ, ఎక్కడికి వెళ్లానో ఎప్పుడొస్తానో తెలియదనీ, చెప్పండి. మరికొందరు సొమ్ము పట్టుగుని నా బాకీలు వసూళ్లు ఇవ్వడాని కొస్తారు. వాళ్ళంతోటిమాత్రం నేను సరయ్య ఇంట్లో ఉంటానని చెప్పండి. (అని, కుడివేపుకి నిష్క్రమించబోయే సరికి, సరయ్య వస్తాడు.)

సరయ్య—డబ్బు విషయం చెవికి వేటలు కే, ఇదిగో, ఇలాఉండాలి!

శానయ్య—(నిదానించి) ఒహోహో! సరయ్యోనా ఏమిటీ! ఇంకేం! చిక్కేలేదూ? నేనూ మీ ఇంటికి రావాలనే!

స—ఏం ఏం!

శా—నా బుర్రలో గొప్పసంగతి ఒకటి ప్రవేశించింది. దాన్నిగురించి నీ సలహా పుచ్చుకోవాలని.

స—అందుకు అభ్యంతరం ఏమిటి? పరమ సంతోషం. రెండోవాడి ప్రమేయంలేకుండా కావలిసినంత మాట్టాడు కోవచ్చు.

శా—కూడోమరి, ప్రస్తుతసంగతి చాలా ముఖ్యమైన సంగతి. ఏవిషయంలోనైనా నాసరే, స్నేహితుల ఆలోచన పుచ్చుకోకుండా ఏమీ చెయ్యకూడదు.

స—నీ అంతర్య స్నేహితుల్లో ఒకణ్ణిగా నన్ను కట్టేనందుకు విధేయుణ్ణి. సంగతి ఏమిటో చెవినివెయి!

శా—నేను ఏం చెబుతున్నా బాగుందని నన్ను నువ్వు పొగడకూడదు. నీమనస్సులో ఉన్న మాట నువ్వు తెగేసి చెప్పాలి—అందుకు నేను నచ్చుగోనీ నొచ్చుగోనీ, వేరుమాట!

స—అల్లానే!

శా—మనస్సులోమాట పైకి చెప్పని స్నేహితుడు కంటె పాతకుడు మరి ఉండడు.

స—నిజం.

శా—అంతరంగిక స్నేహితులు ఈ కాలంలో అరుదు.

స—నిశ్చయం. (అని తొందరపడతాడు)

శా—అందుకని, నువ్వు నీహృదయం పైకిచెప్తావన్నమాట! ఖరార్!

స—ఖరార్!

శా—ఒట్టు!

స—మన స్నేహం మీద ఒట్టు. విషయం చెప్పు బాబూ, చంపేసేస్తున్నావ్.

శా—అల్లాయితే, విను. నేను పెళ్ళిచేసుకుంటే బాగుంటుందా, బాగుండదా?

స—ఎవరు! నువ్వా!

శా—అవును! నేనే! (చూపెట్టుకుంటూ) అనగా స్వాగతం! ఈ విషయంలో నీ సందేహం ఏమిటి?

స—ముదట ఓసంగతి అడుగుతాను చెప్పు.

శా—ఏమిటది?

స—నీ కెన్నేళ్లుంటాయని నీ ఊహ!

శా—నాకా! (అని ఆలోచిస్తాడు.)

స—అవును.

శా—నాకు తెలియదోయ్! కాని, నా శరీరం కేవలం గడియారం లాంటిది. ఎన్నడూ ఇల్లా చిరున చిదను.

స—అది సరిలే! కొంచెం హెచ్చుతగ్గులో నీవయస్సు నీకు తెలియదూ?

శా—తెలియదు. ఏ సికెన్నేళ్ళని మనం ఆలోచిస్తూ కూచుంటాము?

స—సరి. అల్లాయితే, మానాన్నకీ, నీకూ మొదటి పరిచయం ఎక్కడో నీకు జ్ఞాపకం ఉందా?

శా—ఆ. పుష్కరాల్లో.

స—అప్పుడు నీకెన్నేళ్లా?

శా—అప్పటి కిప్పటికే నాకు అరవైకట్టు ఒప్పుగునే కూడు కారు.

స—పోనీ, పదేళ్లనుకో. తరువాత, నీకు ఎన్ని పుష్కరాలు తెలుసూ

శా — మొన్నటిదికాక, మూడు పుష్కరాల కెళ్లాను.

స — మరి ఊరుకో. నీకు ౬౮ దాటాయి, అధికమాసాల్తో అరవై పైమాటలు! పన్నెండేళ్ళ బాల కమూసుడులా మాట్లాడతావేం!

శా — నీ మొహం!

స — ఛీ ఊరుకో! ఈలెక్క సినలు. నీమాటచొప్పునేగా నేకట్టింది! ఇక నాహృదయం చెప్పమన్నావ్ గా! మన్లో మసమాట—నీకు పెళ్ళేమిటిరా నీ మొహం! పెళ్ళనేది ఎరిగో ఎరక్కో సాహసించే యువకులికిగాని, ఇన్నేళ్ళొచ్చి, ఎంతో ఆలోచన ఉండవలసిన నీకా? ఇంతవరకూ స్వేచ్ఛగా ఉండి, ఇప్పుడు బరువుఎత్తుగుని భర్త్రవు కావాలనా అహోరిస్తున్నావ్?

శా — నేను ఒకపిల్లని నిశ్చయం చేసుగున్నాను. ఆపిల్లని నేను పెళ్ళిచేసుగుంటే, నన్ను అనేది ఎవడు?

స — అల్లా చెప్పూ! నువ్వు మొదట్లో ఆ మాట చెప్పందే?

శా — ఆ అమ్మాయి నాకంటికి బంగారంలాఉంది. (తలవంచుగుని సిగ్గభినయించి) నేను ఆమెని మోహించాను.

స — నిజంగా?

శా — నిజంగా. వాళ్ళనాన్ననిగూడా అడిగాను.

స — ఇదోటా?

శా—అవును. ఈరాత్రే సుముహూర్తం. సగిలు కొనాలి. తాంబూలాలు అయిపోయినాయి.

స—ఓ! శేషుగ్గాఉంది. అవశ్యం పెళ్ళాడు. నాసలహా యేమిటి మధ్య?

శా—స్నేహాన్నిబట్టి సలహా కొచ్చాను. ఏమిటి నీ ఊహా? అక్కడికి నా పెళ్ళిమాట నేను అననే కూడదనా? యథార్థ విషయాలు చూడ్డం మానేసి, మాటికి ముందు నా వయస్సు గుణించడం యెందుకూ? (మీసం దువ్వి) ముప్పయి యేళ్ళవాణ్ణి యెవణ్ణయినా సగే రమ్మను నాతోటి! ఎవడొస్తాడో, ఈబస్తీలో! (అని నకిలించి బస్కీతీస్తాడు) నాకో చత్వారమా? ఓ ఇదా? నన్ను గంజికావిడేసి నడిపించాలా? నాకు దంతాలు లేవా? (అని పళ్లూ దంతాలూ చూపిస్తాడు) ఏమంటావ్?

స—నాది కేవలం బుద్ధితక్కువ. నువ్వు అవశ్యం పెళ్లాడాలి.

శా—వెనక నాకు పెళ్ళంటే మంటగా ఉండేది. కాని రెండుమూడు సవబులతో నాఊహ మారిపోయింది. మొదటి మాట, పెళ్లివల్ల పెళ్లాం వస్తుంది. వచ్చి, అర్చడం, తీర్చడం, అలగడం, ఏడవడం, లాంటి తమాషాలు చేస్తుంది. రొండో మాట, నేను పెళ్లాడకపోతే నా వంశం అంతరిస్తుంది మూడో మాట, పెళ్లాడితే కుర్రకుంకలు బయల్దేరి "నాన్నా నాన్నా నాకేమన్నా తెచ్చిపెట్టవ్?" అంటూ కేకలేస్తూ ఏమీ

తెలియని భాషలో అడుగుతూంటారు. ఏమో! (అని కళ్లు మూసుకుని) నాకు అప్పుడే పెళ్లి అయినట్టూ, నలుగు రైదు గురు పిల్లలు చుట్టూ మూగినట్టూ అనిపిస్తోంది! ఇదుగో! వీడు చొక్కాపట్టుగు లాగుతున్నాడు. (కోప్పడి) ఉండరా! (నవ్వుతూ) చొక్కా చిరుగుతుంది, వొదిలిపెట్టమ్మా! మీ అమ్మదగ్గిరికెళ్ళు! యేస్! వీణ్ణి తీసెళ్!

స—(వెళ్ళి శాస్త్రయ్య చెవులో 'ఏమయ్యోయ్' అని అరిచి, అతడు కళ్లు తెరిచిన తరవాత) దివ్యంగా ఉంటుంది. శీఘ్రంగా పెళ్లాడు. (అని వెళాకోళంగా నవ్వుతాడు)

శా—నిజంగా! నీ సలహా పెళ్ళాడమనేనా?

స—అవును. అంతకంటె ఎంజేస్తావ్?

శా—నీవంటి దగ్గిరస్నేహితు డుండబట్టి నాకింత అమూల్యమైన సలహా దొరికింది.

సరయ్య—పెళ్ళికూతురు ఎవరూ? అన్నట్టు.

శా—శాంత!

స—ఎరుపుగా ఉంటుందీ, జోగ్గా డ్రెస్సువేసుకు వెడుతూంటుందీ!

శా—అవును.

స—రాజాలుగారి కూతురూ!

శా—మరే.

స—చచ్చాంరా, దేవుడా!

శా— ఏం ఏం?

స—ఏమీ లేదూ, చాలా బాగుంటుందిలే. తక్షణం వెళ్లాడు.

శా—పిల్లని ఎన్నుకోడంలో నా వివేకం యెంత అమోఘంగా ఉంది!

స—సందేహం ఏమిటి? చచ్చు వొదలగొట్టావు.

శా— ఇల్లాంటి సలహా యిచ్చినందుకు, విధేయుణ్ణి. వివాహానికి నువ్వు లేందే నాకు తోచదు. ఏదో పని తగిలిందనక, తప్పకుండా రావాలి.

స—(లేచి) వస్తాలే. ....(అని కుడివేపుకి నడుస్తాడు)

శా—(లేచి) ఉంటాను.

స—వెళ్ళొస్తా. అనుకూలదాంపత్యం—ఆవిడికి యిరవై ఈయనకి అరవై. ముమ్మాటికీ బాగుం దనుకోవచ్చు మూడుముక్కలు కావచ్చు. వెళ్లిపోతాడు)

2 వ రం గం.

---

[కాషాయి బట్ట కట్టుగుని, చొక్కా తొడుక్కుని శిఖామణి కూచుంటాడు. పుస్తకాలు ఉంటాయి.

కుడినుంచి శౌనయ్యవచ్చి, నమస్కరించి,

ఒక విభూతిపండు తీసి]

శా—శిఖామణి వేదాంతిగారు! తమరు ఈపండు పుచ్చుగోవాలి,

శి—నారాయణ! (అని ఉరదక్కని అట పక్కకి చెడతాడు)

శా—తమరు చాలాజ్ఞానులని వింటాను.

శి—పేరు ?

శా—శానయ్య

శి—(కూర్మోభ్రమని నేలితో ఆని) నాతో మీకు ఏంపని!

శా—శాస్త్ర సలహా కావాలండి. ఒక విషయం నాకు చాలా స్వంత విషయం ఉంది, దాన్ని గురించి! అంచేతే నే వచ్చాను.

శి—శానయ్యగారూ! తమ మాటతీరణి మార్చాలి. ప్రపంచం మిథ్య. అనుమానం! అంచేత 'నే వచ్చాను' అని మీరు అనడం తప్పు. 'నేను వచ్చినట్టు నాకు అనిపిస్తోంది' అనాలి.

శా—అనిపించడమా ?

శి—అవును.

శా—నే వచ్చాగా! ఇంకా అనిపించడమేమిటి?

శి—అదే అనుమానం అంటే! మనం ప్రతీదీ అనుమానించాలి.

శా—అనుమానమేమిటి, మీ తలకాయ్! నేను ఇక్కడ లేనూ! మనం మాట్లాడుకోడం లేదూ?

శి—మీరు ఉన్నారని నేను అనుకుంటూన్నాను! నేను ఉన్నానని మీరు అనుకుంటున్నారు! మనం మాట్లాడు

కుంటున్నాం అని మనం అనుకుంటున్నాం! (అని చిరునవ్వుతో చూస్తాడు)

శా—మీ వాదాలలా ఉంచు! వేదాంతంలోకి దిగారేం? ఉండడం, ఉన్నాం అనుకోడం, అంటూ తర్కంలో పడ్డారేం! ఈ సూక్ష్మాలు అల్లా ఉంచి, వ్యవహారంలోకివత్తాం. నేను పెళ్ళిఆడ్డం స్థిరం అయినట్టు మీతో చెప్పాలనీ, మీ సలహాకోసమున్నూ, వచ్చాను.

శి—ఆ సంగతి నాకు ఎంతమాత్రం తెలియదు.

శా—నే చెబుతున్నాగా!

శి—అయితే కావచ్చు.

శా—పెళ్ళికూతురు బాగా అందంగా, ఇంకా ఎల్లా ఉండాలో అల్లా ఉంటుంది.

శి—అసంభవం కాదు.

శా—ఆ అమ్మాయిని నేను పెళ్ళి చేసుకోడం తప్పా ఒప్పా?

శి—తప్పకుండా ఏదో ఒకటి.

శా—(తనలో) ఓరి వీడి దుంప తెగా! తేలడేం? (పైకి) నేను ఆపెళ్ళి చేసుగుంటే నాకు శ్రేయస్సేనా అని మిమ్మల్ని అడుగుతున్నాను.

శి—ఏమోమరి దానికంతా ఉంది. (అని ధ్యానించడంలో పడతాడు)

శా—పెళ్ళి చేసుగోడం తప్పా!

శి—బహుశా.

శా—(పళ్లుబిగించి) స్పష్టంగా ఏడవ్వయ్యా!

శి—నా ఊహ అదే.

శా—నాకు ఆ అమ్మాయి అంటే చాలాయిష్టం.

శి—కావచ్చు.

శా—వాళ్ళ నాన్న ఇచ్చాడు నాకు ఆ అమ్మాయిని.

శి—అట్లా కూడా అనుకోవచ్చు.

శా—ఇప్పుడడిగేది ఏమిటంటే, ఒకవేళ తీరా పెళ్ళి చేసుగుంటే, ఆ అమ్మాయి నన్ను మోసపుచ్చదు గదా అని.

శి—ఆమాట నిజమే.

శా—నీ అభిప్రాయం ఏమిటి.

శి—(తల పంకించి) ఆలాగే.

శా—అదికాదయ్యా చవటా! నాస్థితిలో నువ్వున్నా అనుకో, ఏంచేస్తా ?

శి—(సూఢిగా) అవును!

శా—నీ సలహా ఏమిటి!

శి—నీకు ఏది ఇష్టమో అది!

శా—నాకు మతి పోయేట్టుంది.

శి—అందుకు నేను కర్తనుగాను!

శా—హాహారి నిన్ను తగలెయ్యా!

శి—కాదలచినది కావచ్చు!

శా—చంపేస్తున్నావురా పిసుగా! (అని కర్రతో శిఖామణిని కొడతాడు)

శి—ఓరి పశువా నీ కేమివచ్చిందిరా!

శా—తెలివితక్కువ పేలాపనికి బహుమతీ.

శి—ఏమి నీ పొగరు! ఇదేనా మర్యాదా? నా అంత జ్ఞానిని కొడతావురా!

శా—(కూచుని భాసింపట్టు వేసుగుని, చిరునవ్వుతో) శిఖామణిగారూ! తమమాట ధోరణి మార్చాలి. మనం ప్రతీదీ అనుమానించాలి. "నన్ను కొట్టావు" అని అనకూడదు. "కొట్టినట్టు అనిపిస్తోంది" అనాలి.

శి—నేను వెళ్లి ఫిర్యాదు చేస్తాను.

శా—(నవ్వుతూ) అందుకు నేను కర్తనుగాను.

శి—ఇదిగో దెబ్బలు కనబడుతూంటేనే!

శా—కావచ్చు!

శి—నువ్వే నన్ను ఇల్లా చేసింది.

శా—అందులో అసంభవం ఏమీలేదు.

శి—నీకు వారంటు పెట్టిస్తా!

శా—నాకు తెలియదు.

శి—నీపని పడతా!

శా—నీ తలచినట్, కావచ్చు!

శి—కాకపోవచ్చు!

(ఎడమవేపుకి వెళ్లిపోతాడు

శాస్త్రి కుడిపక్కకి నిష్క్రమిస్తాడు)

## 3వ రంగం

[శాంత ఇంటి ముందువీధి. ఎడమనించి శానయ్యావస్తాడు]

శా—(తనలో, ఇటూ అటూ నడిచి, ఆలోచిస్తూ) వాకబు చేసిన కొద్దీ అనుమానం జాస్తీ అవుతోంది. అందు కనే శిఖామణిగాణ్ణి మా చెడ్డదెబ్బలు కొట్టాను. పొద్దున్నే నేను లేచే నరికి, బుడబుడక్కలవాడొకడొచ్చి నాకుశుభం జరుగుతుందన్నాడు. 'శుభం' అంటే ఏమిటిరా కుంకా అన్నాను. పెళ్ళిఅన్నాడు. ఆపిల్లవస్తైన ఎల్లాంటిది అవుతుందిరా అన్నాను. అంటే నాకు అర్థంకాకుండా ఎవో ముక్కలు గబ గబ లాడించాడు. పైగా, నిన్నరాత్రిరి నాకు పెద్ద కలొచ్చింది! సముద్రంమీద నేను పడవషికారుట. తుపానుట. దానికి అర్థం ఏమిటోమరోణ్ణి పట్టుగుని శకునం అడగాలి. మొదట ఈ శాంతని పిలిచి మరోమాటు మాట్లాడాలి. పెళ్లి జరిగినలగాయితు తిన్నగా ఉంటుందో ఉండదో దాన్నే అడిగితే తీరిపోతుంది.

(అని, ఈలవేసి, చిటికేసి, "శాంతా! శాంతా!" అని పిలుస్తాడు. సంచీ ఎడంచేతికి వేళ్లాడుతూ, చెప్పులు తొడుక్కుని, గొడుగు వేసుగుని ప్రయాణభేరీలో శాంతవస్తుంది)

శా—(తనలో) మోహనాకారం! ఏమి అందం! ఏమి ఒయ్యారం! ఏ చపట దీన్నిచూసి పెళ్లాడకుండా ఉండ గలడూ!

(పైకి) కాగల భర్తనైన నాకు కాగల భార్యా! ఎక్కడికి బయల్దేరుతున్నావు!

శాంత—షాపుమీద పనుంది.

శా—మీనాన్న ఇంట్లోలేడుకద!

శాంత—లేడు.

శా—ఓసీ! నా బహిఃప్రాణమా! మనకి ఇక పెళ్లి కాబోతుంది. ఇకన్నించి, నువ్వు నేను చెప్పినట్లల్లా వింటూండాలిగాని పేచీలు పెట్టకూడదు. నేటినుంచి నువ్వు నాసొమ్ము. నా సంబంధం నీకు చాలా సంతోషంగా లేదూ?

శాంత—ఇంకా నిమ్మళంగా అంటారేం! నాసంతోషానికి మేరలేదు.

శా—ఎంచేత చెప్పావ్! (అని చిరునవ్వుతో కను బొమ్మలు పైకెట్టి చూస్తాడు.)

శాంత—ఎంచేతంటే, మానాన్న వొట్టి తాష్టీకం. ఇన్నాళ్ళనించీ నాకు స్వేచ్ఛ లేకుండాచేసి మానాన్న నన్ను ఖాయిదాలో ఉంచాడు. ఖాయిదాపద్ధతి నాకు అయిష్టం. నాకు స్వాతంత్ర్యం కావాలి. దేవుడు, ఇప్పటికి, మిమ్మల్ని కనపరిచాడు.

శా—ఇదోటా! (అని కొంచెం తెల్లబోతాడు)

శాంత—మిమ్మల్ని పెళ్లాడ్డంతోటే నాకు కావలసినంత స్వేచ్ఛ మీరు ఇవ్వకమానరు. "పెళ్లాలు దివాంధాలులాపడి

ఉండవలసిన పదార్థాలు" అని వాదించే భర్తల జాతి కాదు మీది. మీ రెక్కడా! మీరు యోగ్యులు, అనుభవశాలురు.

శా—సరి సరి.

శాంత—ఒంటరిగా ఉంటే, నాకు తోచదు—మీకు మల్లేనే. నేనూ మనిషినే. నాటకాలు, మీటింగులు, పిక్‌నిక్కులు, పార్టీలు అంటే నేనూ చెవికోసుకుంటాను—మీకు మల్లేనే. నావంటిది మీకు ఎగరకడం ఉభయతారకం.

శా—(మొహం చిట్లించుకుని, తలఊగించి) అవునూ!

శాంత—మనం దెబ్బలాడుకోకూడదు.

శా—కూడదు.

శాంత—మనం ఒకర్ని ఒకరు అనుమానించకూడదు.

శా—కూడదు.

శాంత—అనగా, నేను ఎవరితో ఏనా కాస్త ఇదిగా మాట్లాడుతూంటే మీరు ఒక్కటూ చూసి మనస్సులో ఇదవకూడదు.

శా—అల్లాగే, అల్లాగే.

శాంత—మీపనుల్లో నేను జోక్యం కలగజేసుకోను.

శా—పాపం!

శాంత—నాపనుల్ని గురించి మీరు యాగ చెయ్యకూడదు. మనకి అన్యోన్యవిశ్వాసం ఉండాలి.

శా—తెలిసింది, తెలిసింది.

శాంత—మీారెల్లానో ఊరుకున్నారేం? మీా మొహం బొత్తిగా మాడిపోయి పాగచూరి పోతూందేం?

శా—(చికిలించి) నాకు కొంచెం కళ్లు చిఱుతలు కమ్మతున్నాయితే, తల తిరుగుతూంది.

శాంత—ఈకాలంలో ఆజబ్బు మామూలైంది, కాని మనపెళ్లితో, అల్లాంటి హెచ్చుతగ్గులు తంగున సర్దుకుంటాయి. సెలవు. నాకీ డ్రెస్సు బాగుండలేదు. బజారులోకి వెళ్లి, క్రొత్త డ్రెస్సు పుచ్చుకుని, ఇల్లు తమకి పంపుతాను. (అని వేంగంతో శాస్త్ర్యులు బుగ్గ తాటించి, రివ్వున వెళ్ళిపోతుంది)

శా—(తనబుగ్గ తను తాటుగుంటూ) ఇదేమిటీ! ఇహను ఇది నామాట ఏం వింటుందీ? ఎంత చిక్కొచ్చిందీ! ఎల్లా ఈపెళ్లి రద్దుచేసుగోడం? సరయ్యమాట విన్నాను కాను గదా! శిఖామణి చెప్పినట్లు అనుమానం మంచిదిలా కనపడు తోంది. సరయ్య కనపడితే బాగుండును! (వెనక్కి తిరిగి) అదుగో! సరయ్యా!

స—ఓయ్! నీకోసమే! నగలు కొంటానన్నావు. షాహుకార్ని రమ్మన్నాను.

శా—అదికాదు, మాట!

స—నీచురుకు తగ్గినట్టుందేం?

శా—కొన్ని చిక్కులు బయల్దేరాయి. నేను యింకా ఆలోచించవలి సొచ్చింది. ఇంకా తరిస్తేగాని పెళ్లి చేసుగోను.

స—నే వెడతాను. నాకు తీరుబడిలేదు.

శా—అది కాదోయ్! నాకు ఓ కలొచ్చింది.

న—(వెళ్ళిపోతూ) అయితే ఏమంటావు?

శా—దానికి కాస్త అర్థం చెబుతావేమో అని.

న—ప్రశ్న కనుక్కో, నాకేం తెలుసు? (అని ఎడమవేపుకి వెళ్ళిపోతాడు)

శా—స్నేహాలు ఇల్లానే ఉంటాయి. ఇక శాంత తండ్రిని కలుసుకుని, మాట్లాడి ఈ సైతాను పెళ్ళి వొదిలించుకోవాలి, బాబూ! (అని ఉసూరుమంటూ కుడిపక్కకి వెళ్ళిపోతాడు)

4వ రంగం.

(శాంత తమారియింట్లో ఒక కుర్చీమీద కూర్చుని చదువుకుంటూ ఉంటుంది. ఎడమవేపునుంచి చంద్రుడు వస్తాడు. శాంత లేచి, షేక్ హాండు ఇచ్చి అతణ్ణి కుర్చీమీద కూర్చోమంటుంది. అతడు, దీనంగా, కుర్చీలో కూలబడి మూలుగుతాడు)

శాంత—ఏమిటండి, విశేషాలు?

చ—ఏమున్నాయి! నువ్వే పెద్దవిశేషం.

శాంత—అదేమిటి అల్లా అంటున్నారు?

చ—నాకు ఎన్నిరీముల ప్రేమజాబులు రాశావ్! ఎన్నిమాట్లు మాట ఇచ్చావ్!

శాంత—నిజమే. లేదన్నానా ఇప్పుడు మాత్రం?

చ—ఇప్పుడు, శానయ్య సంబంధంమాట నిజమే!

శాంత—ఆ.

(కుడిపక్కకి శానయ్య వచ్చి, మాటలు, ఆలకించి నోరు నొక్కుకుంటాడు.)

చ—పెళ్ళి రూంకే?

శాంత—ఆ.

చ—ఈరాత్రే?

శాంత—అవును.

చ—అవురా! (అని ముక్కుమీద వేలుంచుకుని) ఎంతక్రూరురాలవో చూడు! నా జీవితం అంతా నీకోసం పాడుచేసుకున్నాను. ధనంకూడా చాలా అయిపోయింది. ఇక విషం పుచ్చుకోవాలి.

శాంత—మీయందు నాప్రేమ యథాప్రకారంగానే ఉంది, ఉంటుంది. మనం పెళ్ళాడేస్తే కాపరం సాగించడం ఎల్లా? నాదగ్గిరా కానిలేదు, మీదగ్గిరా లేదు. ధనం లేందే జగత్తులేదు. అందుకని, అతడి ధనాన్ని ప్రేమించి అతణ్ణి పెళ్ళాడతానన్నాను గాని, అతనితో కాపరం చెయ్యను. కూడా ఉంటాను! అతడూ ఆట్టేకాలం ఉండడు. (శానయ్య ఉలిక్కిపడి ఆగ్రహం చూపించాలి) మరి ఆరునెల్లనాటికి అతను పైసలు. అప్పుడు నాయిష్టం, అనగా మనపెళ్ళి! (శానయ్యని చూసి, సిగ్గుతెచ్చిపెట్టుకుని) రండి; మిమల్నిగురించే నేను మాట్లాడుతూన్నది. మీ గొప్ప చెప్పుకుంటున్నాను.

చ—నువ్వన్న పెద్దమనిషి....

శాంత—అవును. ఈపెద్దమనిషే నన్ను వరించారు.

చం—అయ్యా! తమ వివాహసందర్భంలో తమర్ని కడుంగడు అభినందిస్తున్నాను. తను విధేయుణ్ణని నమ్మండి. ఇంతకంటె మర్యాదగల పెళ్ళికూతురు భూమిమీద లేదు. శాంతా! ఇంతకంటె లక్షణాలుగల భర్త నీకు దొరకడు. అతని ధోరణి చూస్తేనే, గొప్ప భర్తలాగ కనిపిస్తున్నాడేమిటి? తను స్నేహితుణ్ణి. ఎప్పుడేనా దర్శనం దయ చెయ్యండి.

శాంత—సరే. సెలవు.

(చంద్రుడు ఎడమకి వెళ్ళిపోతాడు.)

శా—మీనాన్న ఇంట్లో ఉన్నాడా?

శాంత—ఇంకా రాలేదు.

(శానయ్య కుడివేపుకి పోతాడు.)

5 వ రంగం

(రాజాలుగారి యిల్లు. వీధిగది. రాజాలు పత్రిక చదువుతూ ఉంటాడు. శానయ్య కుడివేపునించి ఒక్కఅడుగు వచ్చి, నిలబడి, నిట్టూర్పు విడుస్తాడు.)

శా—(తనలో) ఈపెళ్ళి ఉరి ఎల్లానేనా తప్పించుకోవాలి. (పైకి) ఏమండోయి!

రా—ఓ హోహో! లోపలికి దయచెయ్యండి, అల్లుడుగారు!

శా—విధేయుణ్ణి.

రా—ముహూర్తానికి చాలా వ్యవధి ఉన్నట్టుంది. అప్పుడే విచ్చేశారా?

శా—క్షమించాలి.

రా—నాకూ తొందరగానే ఉంది, ముహూర్తం ఎప్పుడు వచ్చునా అని.

శా—నేను వేరే పనిమీద వచ్చాను.

రా—నేను అందరికీ అడ్వాన్సులు కట్టేశాను. బాజా భజంత్రీలు, పాటకులు, బూటకులు, భోజనాలు, తాంబూలాలు, అన్నీ రెడీ. మాపిల్లకూడా ముస్తాబు అవుతోంది! మీకే తిరువాయి.

శా—నేను ..అందునిమిత్తం రాలేదు.

రా—ఏర్పాట్లన్నీ మీకు నచ్చేటట్టే జరుపుతాం లెండి.

శా—అది కాదయ్యా, వినిపించుకోక వచ్చావేం, నేను మరోపనికోసం వచ్చానంటూంటే!

రా—చాలుగాని, రావయ్యా, అల్లుడుకాన. (అని జబ్బుపట్టుగుని కుర్చీమీద కూర్చోపెడతాడు. శానయ్య లేచి మళ్ళియెడంగా వెడతాడు.)

శా—ఒకటి రెండుమాటలు తమతో చెప్పాలి.

రా—ఏమిటయ్యా పట్టింపులూ! ఇప్పణ్నించీ అలకే! బాబ్బాబు! (అని గెడ్డం పట్టుగుని) ముందు నచ్చికూచో.

శా—నేను కూచోను. మొదట మీతో ఓమాట చెప్పాలి.

రా—ఒక మాటా?

శా—అవును.

రా—ఏమిటది?

శా—నేను, తమకూతుర్ని, నాకిమ్మని, మిమ్మల్ని లోగడ అడిగినమాట వాస్తవమే. అందుకు మీరు ఒప్పుకున్న మాట కూడా నిజమే. కాని,

రా—కాని...

శా—కాని, నేను కొంచెం ముదురు. ఆ అమ్మాయి లేత. నావంటివాడు ఆమెకి తగడు.

రా—క్షమించాలి. మీరు మాపిల్లకి పూర్తిగా నచ్చారట. మీతో సుఖంగా జీవిస్తుందిట, మాపిల్ల.

శా—కాదయ్యా! నాకు మాచెడ్డతిక్క. అప్పుడప్పుడు నాకు పైత్యిస్తుంది.

రా—అల్లాంటప్పుడు మాఅమ్మాయి జాగ్రత్తపడగల మనిషే! ఏమీ ఫర్వాలేదు.

శా—సరేలెండి. నేను అవకరపు మనిషనని ఆవిడికి అసహ్యం వెయ్యవచ్చు!

రా—వేస్తేం? గుణవంతురాలి యొక్క మొగుడు ఎంత అసహ్యంగా ఉంటే అంత ఎక్కువ పేరు ప్రతిష్ఠలు ఆవిడికి వస్తాయి.

శా—మీ అమ్మాయిని నాకివ్వద్దని నీకు సలహా యిస్తున్నాను. ఇప్పుడేనా గ్రహించుకో!

రా—ఛీ! వెధవప్రాణం పోయినాసరేగాని, నేను మాట తిరగను. మాపిల్లని మీకే యిచ్చి తీరతాను.

శా—(సవ్వుతూ) పోనీ, మీరు మాట తప్పినందుకు నేను ఏమీ అనుకోను లెండి.

రా—ఒకమాట చెప్తాను వినండి. మీయందు నాకుండే గౌరవం ఎల్లాంటిదంటే, అవతల ఓ మహారాజువచ్చి మా అమ్మాయిని పెళ్ళాడతానన్నాసరే, వాడికి పోనేసి, పిల్లదాన్ని తమ చేతుల్లో ఉంచాలిగాని, మరోటుందా ?

శా—మీరు నాయందు ఇంత ఆదరణ చూపినందుకు కృతజ్ఞుణ్ని. కాని, నేను, మీఅమ్మాయిని పెళ్లాడడానికి వీలు లేకుండా వచ్చిందని చెప్పడానికి సాహసిస్తున్నాను.

రా—ఏమిటీ? నువ్వు మాఅమ్మాయిని పెళ్లాడవ్?

శా—ఆడను

రా—ఏం? నీకేంవచ్చింది?

శా—ఏంలేదూ! నేను పెళ్ళికితగను పైగా, మా నాన్నా, మాతాతా, మరి మా గోత్రంలో ఎవళ్ళూకూడా పెళ్లి చేసుగోడం ఆనమాయితీ లేదుట.

రా—మాభాగే. ఎవరియిష్టం వారిది. బలవంతం ఎక్కడా పనికిరాదు. కాని మొదట నువ్వు మా అమ్మాయిని పెళ్లాడతానన్నావు. అంతా సిద్ధం అయింది. ఇప్పుడు నువ్వు

వెనక్కి తీస్తున్నావు. కాబట్టి, నేను ఏంచెయ్యగలో్నా చూస్తాను. ఒక్క-క్షణం ఉండు.

(అని లోపలికి వెడతాడు)

శా—ఏమిటో అనుకున్నాను. వీడు కాస్త నయమే. ఇంత త్వరగా ఈ బంధం తెంపుగోవచ్చు అనుకోలేదు. పెంద రాళ్ళే మేలుకుండబట్టి గండం తప్పింది. కొంచెం అశ్రద్ధఅయితే, స్థిమితంగా ఏడవ వలిసొచ్చేది. వస్తున్నాడు.

రా— (వచ్చి, నవ్వి) అల్లానే కానియ్యచ్చండీ!

శా—నామాట బోటోయినందుకు నాకు మట్టుకు ఎంత విచారంగా ఉందనుకున్నారు!

రా—దానికేంగాని, ఇవిచూడండి. పెద్దరకంచాకులు! ష్లు! మీకేదికావాలో చూసుగుని, ఒకటి తీసుకోండి.

శా—(వెఱ్ఱిమొహాంవేసి) నాకా?

రా—చిత్తం.

శా—ఎందుకది?

రా—మీరు మీమాట తప్పినందుకు మీకు బహుమతీ.

శా—అంటే?

రా—దెబ్బలాటల్లో, కొందరు కేకలేసుగుని, తిట్టుగుని, గొడవపడతారు. చడీచప్పుడూ కాకుండా పన్లు చెయ్యాలని మా మతం. తమరి అంగీకారం పుచ్చుగుని, అనుజ్ఞ తీసుగుని, మనం ఒకరి గొంతుకలు ఒకరు నిశ్శబ్దంగా నరుక్కోవాలని నామనవి.

శా—ఇదేంబహుమతీ నీ నెత్తిబహుమతీ!

రా—ఏమో! మీరు పిల్లనేనా ఒప్పుగోండి, కత్తేనా పట్టుగోండి.

శా—తమకి విధేయుణ్ణేగాని, దేవుడు నాకీ గొంతుక ఇచ్చింది, కత్తిపెట్టి పొడిపించుగోడానికి గాదు.

(తనలో) ఇంత అమర్యాదాగా మాట్లాడతాడేం, పీనుగూ!

రా—అయినా సరే, ఇల్లా జరపడానికి, తమ సెలవు నిరీక్షిస్తున్నాను.

శా—పిల్లేదు, చాల్లెండి ఎవడేనా నవ్విపోతాడు.

రా—త్వరగా రండి. నాకు వేరే పనుంది. పెళ్ళి ఆడరుకాదూ?

శా—ఆడను.

రా—(క్రరతో శానయ్యని రెండుకొట్టి) అల్లాయితే మీరు నోరెత్తకూడదు. నేను అన్నీ యథావిధిగా చేసే మనిషిని. మీరు మాట తిరిగిపోయారు. నేను పోట్లాడ మన్నాను! మీరు జంకారు. మిమ్మల్ని నేను దంచాను. ఇదంతా లా ప్రకారం రైటు. కాదని మీరు ఏ మొహం పెట్టుగుని అనగల్రో చెప్పండి.

శా—(తనలో) ఓరి శనివెధవా! చావగొడుతున్నాడేం మరీనూ!

(పైకి) ఏమిటయ్యా నువ్వనేదీ? నేను కత్తిసాం చెయ్య లేను, చాకుసాం కూడా నాకు తెలియదు.

రా—నిజంగా.

శా—నిజంగా.

రా—అల్లాయితే పెళ్లాడు.

శా—ఆడను.

రా—(కర్రతో మళ్ళీ రొండుకొట్టి) తమ అనుజ్ఞ తరువాత యిద్దరుగాని లెండి. ప్రస్తుతం మిమ్మల్ని నేను కొట్టవలసి ఉంటుంది.

శా—కొట్టకురా, నిన్ను చంపెయ్యా!

రా—నాకూ ఎంతవిచారంగా ఉందీ! కాని గత్యంతరంలేదు. అయితే మీరు ఓసమాధానం చెప్పేవరకూ మిమ్మల్ని వదలడం అశాస్త్రీయం!

(అని మళ్ళీ కర్ర ఎత్తుతాడు)

శా—ఓరి నీ మొహాం మండా, పెళ్లే చేసుకుంటానయ్యా!

(కుడివేపునించి గబగబా సరయ్య వస్తాడు)

స—సుముహూర్తం గావున, శానయ్యా! నువ్వు నన్ను నీపెళ్లికి రమ్మని పిల్చావ్! పెళ్లిఅంటే, దెబ్బలపెళ్లి అనా నీఉద్దేశం?

శా—నామొదం పోదూ! స్నేహితుడికి జాలి లేకపోతే, శత్రువుకి ఉంటుందా? (అని ఖిన్నుడై పోతాడు)

స—ఆగండి, రాజాలుగారు! ఏమిటిసంగతి!

రా—యావత్తూ సిద్ధం అయింతరువాత నా కూతుర్ని పెళ్లాడనని కూచున్నాడు. కాని, పెళ్లాడేవరకూ నేను వారిని చావగొట్టవలసిన అవసరం వచ్చింది.

స—ఏమయ్యా?

శా—కాదయ్యా, ఇందాకా మీఅమ్మాయి చంద్రుడితో గుసగుసలాడుతోంది. నే విన్నాను. నాడబ్బుని పెళ్లాడుతోందిటగాని, నన్ను కాదుట! నా అనంతరం వాళ్లిద్దరూ పెళ్లి చేసుగుంటారట!

స—అందుకని, నాసలహా ఇప్పుడేనా వినపడుతుందా!

శా—ఇంకా వి (అని లెంపలు కొట్టుగుని) నపడక పోతుందా?

స—(కాగితం ముక్క తీసి) అల్లాఅయితే ఈ కాగితం మీద సంతకం చెయ్యి!

శా—(చేస్తాడు)

స—మీ అమ్మాయిని పిలవండి రాజాలుగారు!

రా—అమ్మాయి! (అని పక్కకిచూసి పిలుస్తాడు)

శాంత—(వస్తుంది)

స—శానయ్యని నువ్వుడబ్బుకోసంమాత్రం పెళ్ళాడుతున్నానని నీప్రియుడైన చంద్రుడితో చెప్పావుట, నిజమే?

శాంత—ఆహా, నిజమే!

స—అయితే విను. శానయ్యశ్శిరాస్తి సలభై యకరాలు అల్లా ఉండనీ. అతనికి రొఖ్ఖం నాలుగు వేలుంది. ఆసామిన్ని నీకిచ్చేస్తే నువ్వు అతణ్ని పెళ్ళాడ్డం మానేస్తావా?

శాంత—ఆ. నాకు ఎప్పుడూ కూడా చంద్రుడుమీదే ప్రేమ.

స—శానయ్య తన నాలుగు వేలూ భద్రంగారనే ఒక లక్షాధికారిదగ్గిర దాచుకున్నాడు. వూపాయి వడ్డీకి అది యిప్పుడు ఆరు వేలయింది. అది యావత్తూ శానయ్య నీకు విలియూ వేశాడు. నువ్వు భద్రంగారిదగ్గిర వసూలు చేసుకో. ఇదిగో కాగితం.

శాంత—(కాగితం చూసుగుని) ఇంత గొప్పసలహా చెప్పినందుకు మీకు మేం కృతజ్ఞులం.

స—రాజాలు గారూ! చంద్రుడిగార్ని రమ్మని సుముహూర్తం దాటకుండా కార్యం జరపండి.

రా—(లోపలికి వెళ్లి చంద్రుణ్ని వెంటపెట్టుగువచ్చి) అమ్మాయి! రా!

(అని యిద్దరి చేతులూ కలిపి) అమ్మయ్య! ఇక ఈపిల్ల పూచీ నీది. (వెడుతూ తనలో) మా అమ్మాయి ఎవర్ని పెళ్ళాడితేం గాని, నాకు బరువు తగ్గింది.

(రాజాలూ, శాంతా, చంద్రుడూ ఎడమ వేపుకి నిష్క్రమిస్తారు.)

న—(వాళ్ళంతా నిష్క్రమిస్తూండగా) శాస్త్రయ్యా! మనం మరి వెడదాం రా! (అని కుడివేపుకి జరుగుతూండగా శాస్త్రయ్య వెనకాల నడుస్తాడు. నడుస్తూ)

శా—నెత్తురూ చీమూ ధారపోసి కూడబెట్టిన డబ్బు గంగపాలు చేశావుకదా, నరయ్యా! అయినా నరేలే! నీమాట నాకు గురి!

న—ఏంజేస్తాం, నువ్వు ఇంకా విన్లేదుకావును. భద్రం గారు లక్షాధికారి అయినా, సంపూర్ణంగా దివాలాదీశాడు. నీ అప్పులో ఒక్కచిల్లిగవ్వైనా వెనక్కిరాదు. అపత్రం నువ్వు ఎల్లానూ నాలిక గీసుగునేదేకదా, పోనీవాళ్ళమీద పారేయ్య మన్నాను!

శా—అల్లానా! సూమంచిపని చేశావు. డబ్బుపోతే పీడాపోయిరి గాని, నీ ధర్మమా అని తప్పింది యీా "వద్దంటే పెళ్ళి".

(నిష్క్రమిస్తారు)

# ఘటన.

["మోలియర్" రచించిన ప్రహసనాలలో ఒక దానికి ఇది అనుసరణం, చాలవరకు అనువాదం. ఇది, 7—3—1932 తారీఖున ఆర్ట్సుకాలేజీలో, యం. యస్. హెచ్. తాంప్సన్ దొరగారి అధ్యక్షతక్రింద జరిగిన సభాసందర్భంలో మొదటి సారి ప్రదర్శించారు]

పాత్రలు.

1. త్రివిక్రమం—ఒక గృహస్థు
2. నీలగిరి—కమలని ప్రేమించినవాడు
3. శానయ్య—నీలగిరికి సేవకుడు
4. కమల—త్రివిక్రమం ఇంట్లోఉన్న కోయపిల్ల
5. పనసయ్య—నీలగిరికి తండ్రి
6. హంసరాజు—పనసయ్యకి ఇష్టుడు

పాత్రధారులు.

1. త్రివిక్రమం—ఉలిమిరి సోమేశ్వరరావు
2. నీలగిరి—పుచ్చా పూర్ణానందం
3. శానయ్య—దుగ్గిరాల సత్యనారాయణరావు
4. కమల—ఐ. భావనాచార్యులు
5. పనసయ్య—ఎన్. వెంకయ్యపంతులు
6 హంసరాజు—సోమంచి యజ్ఞన్న శాస్త్రి

1 వ రంగం.

(కుడివేపునించి నీలగిరి ప్రవేశించి)

నీలగిరి—సరేలే, చంద్రుడూ! కాస్కో! వెనక, నేను హేమలతని ప్రేమించినప్పుడు, నువ్వూ దాన్నే ప్రేమించావు! ఇప్పుడు, నేను కమలకోసం ఇదవుతూంటే నువ్వూ కమలకోసమే యత్నిస్తున్నావ్! బాగా తయారవుతుంది! చూద్దాం ఎవరు నెగ్గుతారో!

(కుడివేపునించే, శానయ్య వస్తాడు)

నీలగిరి—ఏమోయ్! శానయ్యా!

శానయ్య—చిత్తం! ఏమిటి సంగతి?

నీ—సంగతా! కావలసినంత! నా మోహావ్యాపారం అంతా బొత్తిగా అధ్వాంన్రంగా ఉంటోంది. ఇటీవల నేను హంసరాజుగారమ్మాయిని మానుకుని కమలని మోహిస్తూంటే, చంద్రుడూ ఆపిల్లనే ప్రేమిస్తున్నాట్ట విన్నావా? వాడి దిప్పకాయి చేష్టలు!

శా—చంద్రుడా! కమలనా! ప్రేమిస్తున్నాడూ!

నీ—కళ్ళకి అద్దుకుంటున్నాడంటే నమ్ము!

శా—చిక్కే!

నీ—ఇంకా నెమ్మదిగా అంటావేం? అంచేత నాకు మాచెడ్డకోపం వస్తూంది. అసలు నాకు భయమేమిటిలే! నువ్వున్నావుగా నాకూ! నీతో ఎవ్వడూ ఎత్తువెయ్యలేడు. నువ్వు సేవక చక్రవర్తివిగాని, సాధారణ సేవకుడివా మరి!

శా—అయ్యో! ఇక మాటలు ఆక్టే ఖర్చుచెయ్యకండి. అవసరం ఉన్నప్పుడు ఇల్లానే మమ్మల్ని అందలం ఎక్కించి చిక్కుతోలగడంతోటే ఏదో చికాకు తెచ్చుగుని చెప్పుచ్చుగు కొడతారు.

నీ—అబ్బ, సరేగాని, కాస్సేపు కమలగురించి మాట్లాడు, నీకు పుణ్యం ఉంటుంది! ఆ అందంచూస్తే, ఆ అమ్మాయి గొప్ప వంశంలో నేపుట్టి కారణాంతరంవల్ల ప్రస్తుతం త్రివిక్రమంగారి యింట్లో దాసీఅయి ఉందని అనుకుంటాను.

శా—లోపల అనుకోండి, ఈమాట చెబితే మీనాన్న కర్రుచ్చుకుంటాడు! అసలు మీమైన ఖరిచూసి ఆయన ఎప్పుడూ ధుమధుమలాడుతూనే ఉంటాడు. హంసరాజుగారి హేమలతని తమరికి ముడేడితేగాని మీకు కుదురుదాదని ఆయన నాతో చెప్పాడు. ఊరూ పేరూ తెలియని కమలని మీరు ప్రేమిస్తున్నారని గనక ఆయనవింటే ఆయనకోపం అట్ల చెలరేగిపోయి తుపానులోకి దిగుతుంది. అందులో మీరు కొట్టుగుపోవచ్చు!

నీ—చాల్లే! ఇదా! నువ్వునాకు చెప్పడం!

శా—అహం, ఉన్నసంగతి మనవి చేశాను.

నీ—(కోపంగా) నీసంగతీ నీసలహా నాకక్కర్లేదు. నౌఖరు వాడొకడు నీతి బోధచేస్తూంటే వినేబాపతుకాదు మంది. నాకు కోపం రావడం నీకు లాభంలేదు.

శా—(తనలో) కొంచెం అందుకుంది (పైకి) అబ్బే! ఊరికే అన్నానండీ! సహజంగా ఉండే వ్యాపారాలు శౌనయ్య వద్దంటాడా! నాకు మంచితనం తప్ప రెండోది అక్కర్లేదు... అందుకని మీనాన్న చెప్పిన చవట మాటలు వినక, మీ మనస్సు చెప్పినరీతిగా నడవండి. ఈ ముసిలిఘటాలు ఊరుకో లేక, శ్రీరంగనీతులు చెప్పి, కాలవశంచేత తమరు జాగ్రత్తగా ఉండవలిసొచ్చి, యువకుల్ని కూడా అల్లా ఉండమంటారు... నామజాకా మీకు తెలుసు, పంపండి మరి.

నీ—ఈమాట నచ్చింది! లోగడ నేను నా బాధ కమలకి నివేదించాను. ఆ అమ్మాయి నన్ను కొట్టి పారెయ్యలేదు. కాని, ఇప్పుడు చంద్రుడు ఒకడు అడ్డొచ్చాడు. అందుచేత, నువ్వు వంఎత్తు వేస్తావో, వంవ్యూహం పన్నుతావో వంబోను ఒగ్గుతావో! నీప్రజ్ఞంతా చూపెట్టి చంద్రుడి ఆట కట్టెయ్యాలి!

శా—అయితే కొంచెం ఆగండి (తనలోలాగ) ఇప్పుడు వీలేమిటీ!

నీ—మంచి ఎత్తు

శా—అబ్బ! ఉండండీ! వకతొందర. నాది నిదానించే బుర్ర! ఆఁ ఆదీ! మీరు...కాదు...అక్కడికి వెళ్లి...

నీ—ఎక్కడికి?

శా—అది మంచిదికాదు. నేను ఒక మోస్తరుగా...

నీ—ఏ మోస్తరు?

శా—అది నెగ్గదు. పోనీ ఓపనిచేస్తే...

సీ—ఎవరు? ఏంపని?

శా—ఏమో! నేనెరగను.

సీ—అబ్బ! చెబుతావా, లేదా? నాకు మతిపోతోంది.

శా—పోనీండి! మనకిప్పుడు ధనం ఉండాలి. త్రివిక్రమం మన్యపువర్తకం చేస్తాడు. కోయవాళ్లు వీడికి కొంత బాకీపడి యిచ్చుకోలేక యీపిల్లని తాకట్టుపెట్టి వెళ్లారు. అదీగాక, త్రివిక్రమం, డబ్బుకోసం లెంపకాయలూ, గడ్డివగైరా తినేస్తాడు. ఆడబ్బు వాడిమొహాన్ని కొడితే, ఆపిల్లని మనకి అమ్మేస్తాడు. కాని, మీనాన్న కానీ యివ్వడు. మీదగ్గిర దమ్మిడీ లేదు. ఆగండి. కమలని దాచింది ఈగదిలోనే. అదే కిటికీ. నక్కని తొక్కివచ్చారుండీ! ఆ అమ్మాయి ఇల్లా వస్తూంది.

(ఎడమనించి, కమలవస్తుంది)

సీ—ఇట్టి దివ్యసుందర విగ్రహం నాదృష్టిపథాన్ని పడేటట్టుచేసిన ఆదేవుణ్ని నేను ఎల్లాస్తోత్రం చెయ్యాలో తెలియటంలేదు. ఆ నేత్రాలేకదా నాకీబాధ కలిగించాయి!

కమల—నావల్ల ఇంకోరికి బాధకలుగుతుందని నేను అనుకోలేదు. ఒకవేళ, ఆబాధ, నానేత్రాలే కలిగించిఉంటే అది, నాఆజ్ఞ లేకుండా జరిగిన పనన్నమాట!

సీ—బాధంటే సరిగ్గా బాధేఅని నా అభిప్రాయం కాదులే!

శా—అయ్యా! సందర్భం మరిచిపోయి తమరు మేఘ

మండలంలో ఊరేగుతున్నారు. ఉన్నసంగతి మాట్లాడి తమరు త్వరగా ఇదవండి.

(లోపల్నించి త్రివిక్రమం "కమలా" అని కేకేస్తాడు)

శా—నే చెప్పలా?

వెధవకర్మం! ఆముసలాడు, పానకంలో పుడకలాగ, ఇప్పుడే రావాలా!

శా—పదే. మీరు తప్పుకోండి. ఆయన్తో నేను మాట్లాడతాను.

(లగిరి, కుడివేపున దాక్కుంటాడు, ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు)

త్రివిక్రమం—(కమలతో) బయటికి ఎందుకొచ్చావు? అవసరం ఏముంది రావడానికి? నువ్వెవరితోనూ మాట్లాడ కూడదని నేను ఆర్డరు వెయ్యలేదూ?

క—అయ్యో కోపం చెయ్యకండి! కొంత కాలం కిందట నాకు ఈ యోగ్యుడి పరిచయం అయింది. ఇతణ్ణి అను మానించవలసిన అవసరంలేదు!

శా—ఏ నేనా? త్రివిక్రమం మహానుభావులు?

క—అవును.

శా—స్వామీ, విధేయుణ్ని. ఇంత పేరుగల ప్రభువుని చూసేసరికి నాకు పట్టరాని ఆనందం అవుతోంది.

త్రి—అయ్యా, విధేయుణ్ని. ఏమి సెలవు?

శా—అయినా, తమరు పనిమీద వున్నట్టున్నారు ఒక్కమాట చెప్తాను. . ఈవిడ పరిచయం నాకు ఉంది.

త్రి— అయితే?

శా—ఈవిడకి గాది చెప్పడం తెలుసు. ఒక విషయం కనుక్కోవాలని వచ్చాను.

త్రి—ఏం? మీకు మాయవిద్యలుకూడా తెలుసునా?

క—మామూలు విద్యలే తెలుసును.

శా—(నకిలించి) నేను టూకీ తేలుస్తాను! మా యజమానిగారు మనస్సు పాడై ఉన్నారు.

క—(కళ్ళు మూసుగుని) అవును! ఒకపిల్లని గురించి!

శా—మాతల్లో, మాతల్లో! నిజం, నిజం! ఆయన ఎల్లానేనా ఆపిల్లదగ్గిరకి వెళ్ళి, తన ప్రేమయొక్క తీవ్రత చెప్పుగోవాలని ఏక బాధపడుతున్నారు. కాని, ఆయనయొక్క ప్రేమ నిధిమీద ఒకశక్తి ఆవహించిఉంది. దీనికితోడు ఆయనికి శత్రువు ఓడు బయల్దేరాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటీఅంటే, మా యజమానికి ఆపిల్ల దక్కుతుందా, దక్కదా? నిజం మీనోటంట రావాలిగాని, కడంవాళ్ళ లెక్క నాకు లేదు. అందుకనే మిమ్మల్ని అడగడం.

క—మీ యజమానికి జన్మరాశి యేది?

శా—కుంభరాశి గావును! మొత్తంమీద ప్రేమచాంచల్యం లేని రాశే.

క—సరే తెలిసింది. ఈపిల్ల పేరుకూడా తెలిసింది.

నువ్వు మరి చెప్పనక్కరలేదు. ఇప్పుడు ఈపిల్ల కష్టాలలో ఉన్నా తన ఆత్మగౌరవం నిలబెట్టుగునే మనస్థయిర్యం, కలిగి ఉంది. ఈ మొగుట్టు ఇతరులు గ్రహించలేరు.

శా—ఏమండీ! జ్యోతిషంయొక్క ప్రభావం!

క—మీయజమాని సిశ్చలుడై సన్మార్గంలో ఉంటే ఈపిల్ల ఆతనికి దక్కడంలో అసంభవం ఏమీలేదు.

శా—ఈపిల్లకి పైన ఓడు అధికారి పోగయ్యాడుగదా, శనిలాగ!

క—అదే పెద్దచిక్కు!

(నిలగిరి ఇవతలకొచ్చి వీళ్ళని చూస్తాడు.)

శా—(తనలో) ఓరి, తెలివితక్కువా! పెద్ద దెయ్యం లాగ మనుష్యుల్ని ధాటంగా ఎల్లాచూస్తున్నాడో, ఎడంగా ఏడవమంటును!

క—అందుకని, నిప్పుడు ఏమిచెయ్యాలంటే ..

ని—(పూర్తిగా మధ్యకి వచ్చి) అయ్యా! త్రివిక్రమం గారు! క్షమించాలి, ఇతడు నానమ్మిన నౌఖరు. నా ఆజ్ఞ చొప్పునే ఇతడు మీదగ్గిరకి వస్తా. నేనే ఇతణ్ణి పంపింది. (అని తనప్రజ్ఞకి తాను నవ్వుకున్నట్టు నవ్వి) ఈ అమ్మాయిని గురించి మీతో మాట్లాడి, మీరు కోరినడబ్బు మీకిస్తే, మీరు ఈ పిల్లని ఇచ్చేస్తారేమో అనుకుంటున్నాను.

శా—(తనలో) ఓరి, నీ ముహం తగలెయ్యా!

త్రి—ఇదా, సంగతీ! ఇందులో ఎవణ్ణి నమ్మడం? వీడో మాటా, వాడో మాటానూ!

శా—అయ్యో! తమరింకా ఎరగరుగావును. ఈయనకి మతిలేదండి. తలకాయలోది రాగిడిముక్క కూడా కాదు. ఉత్త చౌడు ఎరగరూ!

త్రి—ఎరుగుదునులే. నేను ఎరుగున్నది నేను ఎరుగుదును. మీరు ఏదో చేసేరకమే. (కమలతో) లోపలికిపో. ఇల్లాంటి సాహసపన్లు మరిచెయ్యకు.

(కమల ఎడమ వేపుకి వెడుతుంది)

ఇక మీరు తుంటరిరకం! మ చప్పుడూ ఇల్లాంటిపిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకండి, కోదండం తీయించగల్ను.

(ఎడమకి నిష్క్రమిస్తాడు.)

శా—మా బాగా జరిగింది. న్యాయానికి మసిదర్శి మెత్తగా ఉతికపలిసింది పైపెచ్చు. నువ్వు అసలు రాకపోతే ఏంకొంప మునిగిపోయిందయ్యా! పైగా, లుడుంగువి చక్కా వచ్చి నే చెప్పిందంతా అబద్ధం అంటావేమిటి, తెలివి మద్దెపు చవటమ్మలాగ!

సి—నేను నిజం చెప్పాను, తప్పా?

శా—అబ్బో! చెప్పారు. ఇంతకంటె ఎక్కువ చేస్తారని ఎవడనుకున్నాడు. పప్పులో కాలెయ్యడం పోటీలో తమరిదే బహుమతీ.

సి—ఏదో కాస్త ప్రమాదంవచ్చింది. దానికి అంత

బ్రిహ్మోడం చేస్తావేమిటి? ఎల్లానో కమ్ముకోలేం అంటావా! బాబ్బాబు! నువ్వే ఎదో ఎత్తు లేవదియ్యాలి. నేనుంటే వ్యాపారం పాడవుతుందేమో! కొప్పడకుమరి. నేను పోతాను.

శా—మీరు చెయ్యగల వాటిల్లో అదే మంచిపని. ప్రస్తుతం.

(సిలగిరి కుడివేపుకి నిష్క్రమిస్తాడు. శానయ్య ఇటూ అటూ పచారు చేస్తూంటాడు. కుడివేపునించే పనసయ్య వస్తాడు)

శా—దణ్ణాలండి, పనసయ్య బాబుగారు!

ప—మా నీలగిరి ఎడీ?

శా—నాకీవేళ కనిపించలేదండి! అబ్బో! అబ్బాయిగారు సామాన్యులా!—...అయితే, బాబూ! మన పొలంలోంచి ఎవడో మనిషి వాడొచ్చాడు, తమకి కనపడ్డాడా?

ప—ఎందుకొచ్చాడూ?

శా—పొలం తవ్వుతున్నారట. తవ్వుతూంటే, ఒకచోట, గునపాలు దిగడం మానేసి ఖంగు ఖంగున పైకి ఉబకడం మొదలెట్టాయిట! తీరాచూస్తే, డబ్బుతో నిండి ఉన్న గంగాళాలుట.

పనసయ్య—సరేలే. ఎవ్వరితోనూ చెప్పకు.

(అని కుడివేపుకి పోతాడు)

శా—చిత్తం. (అని నవ్వుతూంటాడు)

## 2 వ ర ం గ ం

(కుడివేపు వెనకనుంచి నీలగిరీ, ఎదరనించి శానయ్యా వస్తారు)

నీ—నేను ఓమంచి పనిచేశాను.

శా—చిత్రం. ఏమిటి?

నీ—ఓ డబ్బుసంచీ దొరికింది. అది హంసరాజు పారేసుకున్నాట్ట. పట్టికెళ్ళి ఇందాకా ఇచ్చేశాను.

శా—ఏడవలేక పోయారు పోదురూ! ఇందాకానే, నేనూ విన్నాను.

నీ—ఏమి పొగరుగా ఉంది నీకూ!

శా—కాదండీ! మీనాన్నా హంసరాజూ ఎప్పుడూ కలిసి ఉంటారు. అందుకని హంసరాజుమీద ఎత్తునడపడానికి వీల్లేదు. ఇంతలో దైవాధ్యా మీనాన్న విడిగా కనిపించాడు. అతణ్ణి పక్కకి తప్పించాను. తరవాత, హంసరాజుని కలుసుకుని, వాణ్ణి నిమ్మళంగా ప్రేమకబుర్లలో పడగొట్టి, వాడి సంచీలాగి పక్కనిపారేసి, వాణ్ణి సాగనంపినపిదప అది తీసుకుని మనికి ఉపయోగించుకుందాం అని చచ్చి చెడితినిగదా, మీరు అది పుచ్చుగుని, "ఇదుగోనండోయ్" అంటూ ఎగడక పోతేం! పీటచెక్కలాగ ఏమూలో కూచోక!

నీ—అది నువ్వు తస్కరించి కిందపడేశావా? అరెరె, నాకు తెలియదే! (అని చిటికె వేస్తాడు)

శా—(తనుకూడా చిటికేసి, వెక్కిరించి, ఆడుతూ)

అరెరె! నాకు తెలియదే! మీకు బుర్రపోతే తెలియదు. మీరు అన్నీ తగలపెడుతూంటే, నావల్ల కాదండీ!

నీ—నేను ఇక్కణ్నించి చాలా జాగ్రత్తగా ఉంటాను! ఎరక్క అల్లా చేసాను. మరిచూడు నాప్రజ్ఞ! నువ్వు ఏదో పన్నాలి బాబ్బాబు (అని బతిమాలుకుంటాడు)

శా—సరే. ఉండండి. నాది అసలు మెత్తని మనస్సు. నమ్మినచోట సాయం చెయ్యకుండా ఆగలేను. శ్రమలేకుండా మీరు మాట ఒప్పేసుకుంటారా? అప్పుడే మరోయెత్తు వేసేశాను! మీరుమళ్ళీ అవకతవకపని ఓటిచేస్తే మాత్రం మొదటికొస్తాం

నీ—చ ఛ. ఈమాటుచూద్దూ.....ఏమిటి యెత్తు?

శా—మీనాన్నగారు స్వర్గస్థులైనారనే వార్త వేసి పాకించి వచ్చాను—అకాత్తుగా ఒళ్లు కొయ్యబారి ఆవలించేశారని.

నీ—మానాన్న ఇంట్లో ఉండగానే!

శా—హంసరాజు సంచీలాగే యెత్తుకోసం పక్కకి తప్పించానని చెబుతూంటే వినరేం!

నీ—పక్కకి అంటే?

శా—పొలం పంపించాను. అక్కడ పనివాళ్లుతవ్వుతూంటే, కాసుల్తోనిండిన గంగాళాలు గునపాలకి గోచరించాయి అని ఆయన్తో అనేసరికి ఆయన అక్కడికి పరుగూ! ఆయనేకాదు, ఊళ్ళో సమాంమంది అటుధౌడూ! ఇప్పుడు

మనం మీనాన్నగారికి అంత్యక్రియలు జరిపేయత్నం చేస్తూన్నట్టు నటించాలి.

ఈ సంగతి హంసరాజుకికూడా చెప్పించాను. మీరు ఆచాటున నుంచోండి. నేను హంసరాజుని పిల్చి అతడితో మాట్లాడుతూంటాను. కొంత సేపటికి మీరు కూడారండి.

(నీలగిరి కుడిపక్క దాక్కుంటాడు)

శా—(ఎడమ వేపుకి నడిచి) హంసరాజు గారూ!

హం—ఆఁ (అంటూ, వస్తాడు)

శా—ఈ వార్త వినేసరికి మీకు ఆశ్చర్యం వేసిపోయి ఉంటుంది.

హం—అదే! విపరీతపు మరణం!

శా—ఆయనదే లోటు. ఇంత దారుణపు పనికి ఆయన్ని క్షమించకూడదు. నేను క్షమించను.

హం—కాస్త తీసుగోడానికేనా ఆయనికి తీరుబడి లేకపోతే.

శా—మరణానికోసం ఇంత తొందరంటూ ఎక్కడా చూడలేదండీ.

హం—పాపం నీలగిరి!

శా—ఆయన విచారంలో కేవలం మునిగి ఉన్నాడు. తలకాయ గోడ్డొట్టి కొట్టుకున్నాడు. తనుకూడా తండ్రితో పోతానంటాడు. తండ్రి విగ్రహం అతని కంటపడితే అతడు

ఇంకా ఏమి ప్రమాదం తెస్తాడో అని అప్పుడే ఆశవాన్ని కట్టేశానండి.

హా—అయ్యో పాపం! అప్పుడే ఎందుకు కట్టేశావ్ నేనింకా చూతాం అనుకున్నానే! పైగా ఒకవేళ ఇంకా జీవం ఉందేమో! ఇల్లాతొందరపడి కొందరు హత్యలు చేస్తూం టారు.

శా—ఆవిషయం నేను గారంటీగా చెస్తాను! అందు చేత, నీలగిరి తన తండ్రికి అంత్యక్రియలు శుభ్రరంగా చెయ్య దల్చుకున్నాడు. అతని రాబడి మీకు తెలిసిందే. కాని, అతడు, ఇంకాఏదీ! కుదరాడు. ఆస్తి అంతా కాకితాలమీదే ఉంది. అందుకని, తమర్ని ప్రార్థించి ఒక వెయ్యి పట్రమ్మని నన్ను పంపించాడు.

హా—అవు నవును.

(అని ఎడమవేపుకి వెడతాడు. శానయ్యాకూడా వెంబడి స్తాడు. అప్పుడే వాళ్ళిద్దరూ వెనక్కి వస్తారు. ఈలో పల నీలగిరి కుడివేపునించివచ్చి, ఎదరకూ చుసి, తలవంచుగుని, విచారం అభినయిస్తాడు)

హా—ఊరుకో నీలగిరీ! మీనాన్నకి యెంతలోవచ్చింది పాపం! పనసయ్య మంచివాడేమరీ! అయితేం, మృత్యువుకి మొహమాటం ఏమిటి? పొద్దున్న కలకల లాడుతూఉన్నాడు.

శా—అయితేనేమండీ ! చిటికెలో బోలెడంత జరిగి పోతూంటుంది

సీ—అయ్యో (అని ఏడుస్తాడు)

హ—ఊరుకో వెర్రిసీలం! ఇంతాచేసి, మీ నాన్న కూడా ఓమనిషేకదా! మృత్యువుని తప్పించుగుని ఎవడు బతగ్గలడూ!

సీ—అయ్యో!

హ—మరోటీ. మృత్యువు, నోటీసుకూడా లేకుండా, మనుష్యుల్ని లాక్కుపోతుంది. దానికి జాలేమిటి?

సీ—నాయనోయ్!

శా—మీ సమదాయింపు వ్యర్థం. ఇతణ్ని విచారం చుట్టబెట్టింది.

హ—ఈ దుఃఖం పోదు, నాయనా. ఏదో కొంతవరకేనా మరిచిపో.

సీ—బాబోయి!

హ—ఇదిగో. మీనౌకరు చెప్పాడు, సొమ్ముకావాలని. ఈ డబ్బు తీసుకుని అంత్యక్రియలు శ్రద్ధగాచేసెయ్.

సీ—అయ్యో! అయ్యో!! నాయనో!!!

(అంటూ సొమ్ము అందుకుంటాడు)

శా—చూశారా! ఆమాట అనేసరికి ఇతడికి విచారం వెయ్యిరెట్లు అవుతోంది.

హ—లెక్కచూస్తే, మీకు నేను ఇంత ఇవ్వనక్కర్లే దేమో! అయితేం, నువ్వుఇది కావలిసినంత వాడేసుకో.

సీ—అయ్యో!—(అని ఏడుస్తూ కుడివేపుకి పోతాడు)

శా—మా యజమానికి ఎల్లాంటి దుఃఖం వచ్చిందండీ (అని ఏడవబోతాడు)

హ—శౌనయ్యా! కాస్త రశీదుముక్క నాకిప్పిస్తే బాగుండును.

శా—(వినిపించుగోకుండా) ఒక్కడే కొడుకుగూడాను.

హ—ప్రపంచంలో ఏదీ నమ్మేటందుకు వీల్లేదు.

శా—అయ్యో ఉండండి

హ—కాస్త ముక్కరాయించు.

శా—ఆయన ఇంతవిచారంలో యెల్లారాస్తారూ?

ఆయన కాస్త స్థాయీ పడడ—తరువుగా మీకు రశీదు తెస్తాను. సెలవు. నాకుకూడా గుండె కరిగిపోతోంది. వెళ్ళి, అగ్ని కలుసుగుని, పూర్తిగా రాగాలెడితేగాని, తోచటంలేదు.

(అని కుడివేపుకి పోతాడు)

హ—ఈ ప్రపంచంలో అన్నీ చిక్కులే. (అని ఎడమ వేపుకి వెళ్ళిపోతూండగా పనసయ్య వస్తాడు)

హ—(కుడివేపుకి జరిగి) చచ్చాన్రా దేవుడా? దడ పుడుతోంది! ఏమిటి? పనసయ్య మళ్ళి బతికాడేం! (గుటక వేసి) బాబోయ్! ఇతని ఆత్మకి శాంతి చాలలేదా యేమిటి చెప్మా!

పోయింతరువాత పాపం ఎంత చిక్కాడో! కళ్లు గుంటలు పడ్డాయి! నామీాదకి రాకు!

ప—అల్లా అనవసరంగా భయపడిపోతున్నా వేం!

హ—నువ్వు, కొంతదూరాన్ని ఆగి, ఎందుకొచ్చావో చెప్పు, నాదగ్గిర సెలవు పుచ్చుగోడానికే ఇంత శ్రమపడ్డా నంటావా, నాకు అంతగౌరవం అనవసరం! నీజీవుడికి శాంతి చాలకపోతే శాంతిచేయిస్తాను. నన్ను మాత్రం ఇకభయ పెట్టకు.

ప—నాకెంతకోపం వచ్చినా, నవ్వుకూడా వస్తోంది.

హ—అయ్యో, ఏమిచోద్యం. చచ్చిన వాడికి నవ్వు కూడా ఏమిటి?

ప—ఇదేం హాస్యమా! లేక నీకు పిచ్చి పట్టిందా! బతుకున్న వాళ్ళని చచ్చినట్టు కడుతున్నా వేం?

హ—ఇప్పుడేగా నిన్ను కట్టేసింది?

ప—నాకు తెలియకుండా నే నెల్లా పోయానుచెప్మా.

హ—శానయ్య నీమరణవార్త చెప్పగానే నాకు మర ణంం అంతపని జరిగింది.

ప—నీకు ఇప్పుడు మెలుకువా, నిద్రా? నువ్వు నిజం గానే నన్నెరగవ?

హ—నీశరీరం వెనక టికీమల్లేనే ఉంది. కాని ఎప్పుడు ఎల్లమారుతుందో! నువ్వు లావెక్కావు, మొహం చూస్తే భయంవేస్తోంది. నన్ను ఇంతటితో వదిలిపెట్టు.

ప—మరో అప్పుడు దీనికంతకీ నేనూనవ్వేసిఉందును. నామరణవార్త ఒకటీ, నాపొలంలో ధనం దొరికిందన్న వార్త ఒకటీ, ఈరెండూకూడా ఆశానయ్యే పీనుగు కల్పించాడు. వాడు తుచ్ఛుడు, నీచుడు, లుచ్ఛా! పరమలుచ్ఛా యెందుకేనా తగును.

హా—అల్లాయితే నాకు టోపీ వేశాడన్నమాట! పోనీ ముట్టుగుచూద్దాం. (ముట్టుగుని) పాపం పనసయ్యే! ఓరి నామతి మండిపోనూ! ఈసంగతి ఎవరితోటీ అనకుస్మీ, ఎదేనా ప్రహసనం రాయగల్రు నామీద! కాని, పనసయ్యోయ్! నాదగ్గిర వాళ్ళిద్దరూ ఒకవెయ్యి పట్టిగెళ్ళారు, నిన్ను పాతేసి నీకు అంత్యక్రియలు జరపడానికంటూ!

ప— అదీ కిటుకు! నీకర్మం! ఆడబ్బుసంగతి నాకు తెలియదు. నేవెళ్ళి ఈశానయ్యమీద రిపోర్టుఇచ్చి, వాడుదొరికితే ఎంతడబ్బైనాసరే ఉరి తీయించేస్తాను.

(అని ఎడమవేపుకి వెడతాడు)

హా—(ఒక్కడూ) ఎంతమూర్ఖుణ్ణి! తుంటరిపీనుగుల మాటలునమ్మి, ఒక్కపూటలో చూస్తూండగా బుద్ధీ డబ్బూ కూడా నష్టపోయాను. ఇక నడవచ్చు.

(అని కుడివేపుకి వెళ్ళబోతూండగా నిలగిరివస్తాడు)

ఆఁ! నిలగిరి ఇల్లా వస్తున్నాడు.

(ఆలోచిస్తూ పచారు చేస్తాడు)

నీ—(ప్రవేశించి) ఇక ఇదెట్టి ఆపిల్లని కొనెయ్యడమే (అనుకుంటాడు)

హ—(అతిదీనంగా) ఏంనాయనా! విచారం కొంత తగ్గించుకున్నావా?

నీ—(ఇపుడు మొహం ఇంకా విచారంగాపెట్టి) ఎల్లా తగ్గుతుందీ! (అని చీదాలి)

హ—పోయినవాళ్ళు మళ్ళీరారు! నువ్వు అల్లానే కాస్త బండకెత్తి తిరగాలి. అయితే, చూడూ, ఓమాట చెప్పాలనుకున్నాను, ఇందాకా నకిచ్చినడబ్బులో కొన్ని మారనినాణాలు ఉన్నాయి. తొందర్లో అల్లా ఇచ్చేశాను మంచివి ఇప్పుడు తెచ్చాను. ఈ కాలంలో ఎక్కడచూసినా ఫోర్జరీలే, దిక్కుమాలింది. అందుకని అనుమానించకుండా డబ్బు తీసుకోడం భయంగా ఉంది.

నీ—మారనివరుకు నాకేమీ కనిపించ లేదే!

హ—నువ్వు కుర్రాడవు, నీకేంతెలుసూ, నాకు తెలియాలిగానీ!

నీ—అయితే ఇదిగో మూట. పిరాయించండి.

హ—అన్నీ యింతే!

నీ—ఇంతే!

హ—అయితే సరే. అమ్మయ్యా. (అని డబ్బు దాచుకుని) మరి దయచెయ్యి! లుచ్ఛావేషాలేస్తావ్ నాదగ్గిరా! రాయల్లా ఉన్నమనిషిని పట్టుగుని పోయాడంటావు? తంత్రీకే

ఇంతచేసినవాడవు, నేను పిల్లనిచ్చి మామగార్నైతే, సన్మానం చేద్దువో! నీకు పిల్లని ఇవ్వవలసిందే? సిగ్గుబిడియాలు వద్దూ! నడునడు.

(అని కుడివేపుకి పోతాడు)

నీ—(తెల్లబోయి) అప్పుడే ఎల్లాపట్టుకున్నాడు నన్ను పీడగా.

(ఎడమవేపునించి నవ్వుతూ శాస్త్రయ్య వస్తాడు)

శా—;మనది, ఏం అదృష్టం అండీ! ఎవరు నెగ్గగలరు ఇల్లా? అరుసార్లు పురుషత్తు ఇచ్చాను ఎవణ్నైనా నెగ్గమను! కమలని కొనుక్కొస్తాను, ఏదీడబ్బు!

నీ—(దీనంగా) శాస్త్రయ్యా! చక్రం తిరిగిపోయింది.

శా—సంగ తేమిటి?

నీ—హంసరాజు,ఆమూటలోకొన్ని ఫ్రాటాలూ,కగోడాలూ ఉన్నాయి, పిరాయిస్తాను, మూట తెమ్మనికొట్టశాడు.

శా—హాస్యమా?

నీ—నిజమే!

శా—ఒట్టు!

నీ—ఒట్టు నాకు భయంగానే ఉంది, నీకు కోపం వస్తుందని.

శా—నాకు కోపం ఎందుకూ! కమల ఖైదులో ఉండనీ, మాననీ, చంద్రుడువెళ్ళి కమలనికొనుక్కోనీ మాననీ నాకెందు కీగోల.

నీ—అప్పుడే అంత విరక్తిగా మాట్లాడితే ఎల్లాగోయ్‌ శాస్త్రప్రమాదం చివర్నిగా వచ్చింది నావల్లా! ఇది మినహాయిస్తే, నేను ఏడుపుపార్టు బాగా అభినయించలేదూ!

శా—అందుకనే మీరు స్వంత ఖర్చుమీద ఓ మోడలు చెయించుగోండి.

నీ—సరేనోయి! తప్పునాదే. మరి నువ్వు సాయం చెయ్యకపోతే ఎల్లా?

శా—సిద్ధేయున్ని. నాకు తీరుబడిలేదు.

నీ—బాబ్బాబు! బతిమాలుతున్నాను.

శా—నేను వినిపించుగోను.

నీ—నువ్వు కనికరించకపోతే, నేను చచ్చిపోవాలి.

శా—మహారాజులా!

నీ—కత్తి తీస్తా!

శా—దివ్యంగా.

నీ—సెలవ్. దయుంచు. శానయ్యా!

శా—సెలవు. దయుఉంచండి, నీలగిరిగారు!

నీ—నిజమే?

శా—ఇంకా చూస్తారేం?

నీ—నే పొడిచేసుగుంటే నాబట్టలు లాగవచ్చుననా?

శా—ఇదంతా నటనే అని నాకు తెలియదనా? సరే, నడవండి!

## శివరంగం

[నల్లటికోటూ, తలకి ఎర్రగళ్ళ రుమాలూ, కాలికి కడియం ధరించుగుని మన్యపు వర్తకుడు వేషంలో నీలగిరి కుడివేపునించి వస్తాడు. శౌనయ్య వెనకాలే వస్తాడు.]

శౌ—ఈ వేషంలో మీరు బాగానే ఉన్నారు.

నీ—ఈ కొత్త పన్నాగంతో నాకు కొంతఆధారం కలిగించావు, నీ ధర్మమా అని.

శౌ—నాకోసం ఎప్పుడూ అంతే. బుస్సు మంటుంది. అప్పుడు ఘాం ఘాాం అంటాను. అల్లాఅంటే ఎంతో అనక పోయినా అంతే అసలు.

నీ—నేను నీ మేలు మరుస్తానా!

శౌ—దానికేం లెండి గాని, ఈ సారిగనక మీరు ఏదేనా ప్రమాదం తెస్తే, దాన్తో అఖరు. మీ వేషానికి కావలసిన ముక్కలు కంఠతా వచ్చాయా, ఇప్పటికేనా!

నీ—వచ్చాయిగాని, నువ్వు త్రివిక్రమం గాణ్ణి ఎల్లా మువ్వావు? ఎల్లా బుట్టలో వేశావ్?

శౌ—ఏదో తంటాలు పడ్డాను. అతని ఘోమంతా నాదే అయినట్టు మాట్లాడాను. అతనికి శత్రువులు బయల్దేరి కుట్ర చేస్తున్నారన్నాను. నన్ను అందులో చేరమంటే చేరనని చెప్పానన్నాను. రోజులు మంచివి కావన్నాను. వెధవవన్లంటే నాకు మంటన్నాను. నాడబ్బా దస్కం యావత్తూ అతని

దగ్గిరే దాచుకుంటూ ఉన్నాను. దాన్తోటి లొంగాడు. తన గతించిన కొడుకు ఎల్లానో బతికినట్లూ, వాణ్ణి తను చూసి నట్టూ తనకి రాత్రి కలొచ్చిందిట, ఆ కథంతా చెప్పాడు. ఆ కథని బట్టే ప్రస్తుతం మనం ఈ వేషం వేస్తూంట

నీ—నాకు తెలుసు లేస్తూ, ఇందాకా చెప్పిందేగా!

శా—తమతో ఎన్నిమాట్లు చెబితేం, ఏచిన్న అంశం లోనో దూడేసి ఊరుకుంటారు.

నీ—అబ్బ, ఇకనడూ! ఈ వేషంలో ఎంతసేపని ఉం డడం?

శా—ఎక్కడా మరీ కురుసుగా వెళ్ళకూడదు. వెడితే ఎదురు దెబ్బలు తగుల్తాయి. తమ తల గట్టిది. ఏ సంగతీ అందులో ప్రవేశించదు; మేకుకూడా దిగదు. అందుకని మళ్ళీ వినండి.

నీ—నీకీ శ చాదస్తం పట్టుకుందేం?

శా—చిత్తం. వినండి. మన పన్నాగ ప్రకారం, త్రివి క్రమం వెనకటి పేరు గణపతి. అతడు మన్యంలో సువర్ణ దేశంలో వజ్రపురంలో మకాం. అక్కడ ఏదో రాజద్రోహం చేసి, పట్టుకుంటారని రాత్రికి రాత్రి ఇక్కడికి లేచొచ్చాడు. ఆ వచ్చేటప్పుడు పెళ్ళాన్నీ, కొడుకునీ, కూతుర్నీ వొదిలేసి వచ్చాడు. వచ్చిన కొద్ది రోజులకే భార్యా, పిల్లా, తప్పిపోయి నట్టు తెలిసింది. ఎన్నాళ్ళకీ వాళ్లు రాలేదు. అల్లాంటి విచా

రంలో కొడుకుని దగ్గిర ఉంచుకొని భరించలేక, సింహపురం ఉత్తరం రాసి, ఆ పసిబాలుణ్ణి అక్కడ చదువుకి పెట్టాడు. ఇది జరిగి ఇప్పటికి 15 ఏళ్లు అయింది. ఇదీ అతని కథ!—ఇక మన సంగతి! మీరు సువర్ణదేశపు వర్తకులు. ఆయన కొడుకుని తమరు చూసినట్టూ, ఎరిగి ఉన్నట్టూ, ఇప్పుడు నాటకం ఆడాలి. ఆయన భార్యనీ కూతుర్నీ కుడా బానిస స్థితిలోంచి తమరు డబ్బోసి విడిపించినట్టు చెప్పాలి. మరి మీం కూడా ఎందుకు తీసుకు రాలేదంటే, తొందరగ పనిమీద ముందు నే వచ్చేశాను, నా వెనకాలే వాళ్ళు బయల్దేరుతారు, అని చెప్పాలి. ఇప్పుడేనా పారం బాగా తెలిసిందా? ఏదో దిక్కు-మాలి జవాబు చెప్పి మళ్ళీనాకు పీకలమీదికి తెస్తారా?

నీ—ఇన్ని మాట్లు చెప్పడం శుష్కదండగ! నాకు మొదటనారే తెలిసి పోయింది.

శా—అల్లాయితే నే వెళ్లి ఉపక్రమిస్తాను

ని—మాట మాట! ఆయన కొడుకు ఎల్లాఉంటాడో వర్ణించమని ఆయన అడిగితే?

శా—కష్టమేమరి? కాని ఒకసంగతిలెండి. ఆ అబ్బాయి చిన్నప్పటికీ మల్లేనే కూచున్నాడా ఏమిటి మారకుండా' ఏదో బాగానే ఉన్నట్టు వర్ణించుగుపొండి.

నీ—అల్లానే! అయితే, నన్ను ఒక వేళ ఋ సిలాడు ఆన వాలు పట్టి పోల్చేస్తే!

శా—ఈ సంగతీ చెప్పానుగా! మీ జ్ఞాపకం పడిసిస్తే ఉందండీ! మిమ్మల్ని ఒక్కమాటేగా, అతడు చూసింది పైగా, ఈగడ్డం, వేషం ఇవన్నీ ఉన్నమీాదట, నేనే మిమ్మల్ని పోల్చుగోలేక పోతున్నాను, ముసిలాడి వశమా?

నీ—అవును, నిజమే. కాని, సువర్ణదేశంలో, ఏ భాగంలో?

శా—అబ్బ! చివరకి మీారు అంతా తగలేస్తారు!—పశ్చిమభాగంలో.

నీ—ఆ ఊరుపేరు యేమిటంటే?

శా—ఇది నెగ్గే వ్యాపారం కాదు. బండాఘరం! నన్ను ఈయన కదలనీయడు. అంతా వచ్చునంటాడు. ఊరుపేరేనా జ్ఞాపకం లేదు, డజనుసార్లు చెప్పినమీాదట!

నీ—సరే, రెడీ, నడు.

శా—ఈ మాటేనా సజావుగా ఉండనీ. మీా స్వంత పైత్యం ఇందులో కలపకండి.

నీ—అబ్బ, ఊరుకో, ఎప్పుడూ నీకు అపనమ్మకమే.

శా—జాగ్రత్త! ఆ అబ్బాయి పేరు, ప్రసాదు—చదువు సింహాపురంలో—గురువు రామోజీ—త్రివిక్రమం వెనకటి పేరు గణపతి.

నీ—ఏమిటదీ! నేనక్కడికి వాజమ్మననా, చవటననా!

శా—ఆఁ, వాళ్ళకి చేరుపేమో అని.

(శానయ్య ఎడమపక్కకి నడిచి, త్రివిక్రమంగారిని
పిలుస్తాడు. త్రివిక్రమం వస్తాడు)

శా—వీరేనండి, నేను తమతో చెప్పిన వర్తకులు.

త్రివిక్రమం—మంచిది. నాకు తిరిగి మంచి రోజులు రావడానికి కారణం దేవుని దయ.

శా—మీరు కలగన్నారు, సామాన్యులా! కలలు అబద్ధం అనేవాళ్ళని ఇప్పుడు ఏం జెయ్యాలి?

త్రి—(నీలగిరితో) అయ్యా! మీ ఋణం నేనెట్లా తీర్చుకోగలను! నాకు శుభవర్తమానం చెప్పడానికి వచ్చిన దేవదూతకి నే నేమి ప్రత్యుపకారం చెయ్యగల్ను?

నీ—స్తోత్రాలు అనవసరం.

త్రి—(శానయ్యతో) ఈ సువర్ణ దేశస్థుడులాంటి వాణ్ణి ఎక్కడో గాని చూశానయ్యా, శానయ్యా! జ్ఞాపకం చాలకుండా ఉంది!

శా—నేనూ ఇప్పుడు ఆమాటే మీతో అనాలని అనుకుంటూంటే మీరే అనేశారు. మనిషిని పోలిన మనిషి ఉంటూ టాడు.

త్రి—అల్లాయితే, మాకుర్రాడు మీకు కనిపించాడూ?

నీ—చిత్తం. కనిపించాడండీ, త్రివిక్రమంగారు.

త్రి—తన సంగతి మీతో చెప్పకుని, నన్ను గురించి కూడా మీదగ్గిర ముచ్చటించాడేం?

నీ—ఆహా! ఓ లక్షసార్లు మిమ్మల్ని వర్ణించాడు.

శా—(నీలగిరితో) అబ్బ! అన్నిసార్లెందుకూ? కొన్ని తగ్గించకూడదూ!

నీ—మీా రిప్పుడు సరిగ్గా ఎల్లా ఉన్నారో అల్లా, విగ్రహం, మొహం, రీతి, అచ్చంగా ఇల్లానే వర్ణించాడు.

త్రి—(అనుమానిస్తూ) అప్పటికి వాడికి ఆరేళ్ళ వయస్సుగదా, ఎల్లా వర్ణించగలిగాడు నన్నూ?

శా—పేగు సంబంధం గనక మీా విగ్రహం యొక్క ఛాయ ఆ కుర్రాడి హృదయంమీాద అల్లా ముద్దర కొట్టినట్టు ఉండిపోతుంది

త్రి—సరే చాలు. ఆ అబ్బాయి ఎక్కడ ఉండగా వొదిలిపెట్టి వచ్చారు మీారూ?

నీ—వంటాపురం!

త్రి—ఆ దేశంలో ఈ పేరే వినలేదేం?

శా—(తనలో) హరోరి, త్యాష్టరిం! (త్రివిక్రమంతో) తమకు తెలియలేదు గావును. అతని ఊహ "బండాపురం". "బ" అన్నా "వ" అన్నా ఒకటే కాదూ! అదీ! "డ" అనే అక్షరమే కటువుగా పలికితే "ట" అవుతుంది.

త్రి—అదా! నాకు చెబితేగాని తెలియలేదుస్మీ. 'మానాన్న ఫలానా ఊళ్ళో ఉన్నాడు, మీారు వెళ్లి కలుసుకోండి' అని మీాతో అన్నాడా, మావాడు?

శా—(తనలో) సమాధానం చెప్పకుండా దిమ్మరలా నుంచున్నాడు. (చేతులు తిప్పి నీలగిరికి కొన్ని సంజ్ఞలుచేసి, ఆసంగతి త్రివిక్రమం కనిపెడుతూన్నట్లు గ్రహించి, చెడీలో చెయ్యితిప్పుతూన్నట్టు అభినయించి) చిన్నప్పటి చెడీ జ్ఞాపకం వచ్చింది. అప్పుడు చెడీలో నే ఎరుగున్నంతవరకు, నాకు చాలిన చెయ్యిలేదు. అందుకని, చెడీరంగంలోకి దూకేట ప్పుడు అందరూ నాకు మొక్కి మరీ వెళ్ళేవారు. నా బహు మతులు చాలాభాగం చెడీవే.

త్రి—అప్పటి నీ చెడీసంగతి, ఇప్పుడు నా కెందుకులే! (నీలగిరితో) నాకు అప్పట్లో ఏంపేరని అన్నాడు, మా అబ్బా యి, మీతో?

శా—(రాగధోరణిగా) గణపతిగ అలల ఆరు, దేవు నికి మీయందు ఎంతదయ!

నీ—అదీ, మీ పేరు. ఇప్పటిది అరువు పేరు

త్రి—అయితే, తను ఏఊళ్లో పుట్టినట్టు చెప్పాడు, మా వాడూ?

శా—వజ్రపురం మంచిదేగాని, కొన్నాళ్ళకి విసుగు పుట్టచ్చు!

త్రి—అబ్బా, ఏమిటయ్యా! చెవికింద. ఏకలొడలొడా!

నీ—అతను పుట్టింది వజ్రపురంలో.

త్రి—చిన్నప్పుడు చదువుకి అతణ్ణి ఎక్కడికి పంపించా నన్నాడు?

## 4 వ రంగం

[ఎడమవేపునించి శానయ్యా, నీలగిరి కాఫీ వగైరాలు స్వీకరించి వస్తూన్నట్టు వస్తారు.]

శా—ఇల్లాంటి దారుణ ప్రమాదాలు చేస్తూంటే మన వన్నాగం వీధిని బడుతుంది.

నీ—ఏముటోయ్, అస్త్రమానం, వెధవ కోప్పడ్డం నువ్వూనూ! ఏమిటి నువ్వు తగాదా పెట్టేదీ? ఈవేషం అంతా నేను మెడల్సు పొందేటట్టు అభినయించ లేదూ?

శా—మాటల్లో అవకతవక పోనీ సర్దుకు ఏడిచాననుకోండి. చేష్టల్లోనూ అంతే? ఎంత ప్రేమవుంటే మట్టుకు! గుంభన అక్కర్లేదూ?

నీ—నాఅంతగుంభనగా ఎవ్వడూ ఉండలేదు. నేను కమలతో మాట్లాడందే?

శా—మాట్లాడకపో తేసరా? కాఫీతాగివచ్చిన కాస్సేపట్లోనూ, సంవత్సరంలో కలిగించవలిసిన అనుమానాలు కలిగించేశారు.

నీ—ఏంజేశానమ్మా?

శా—(వెక్కిరిస్తూ) ఏంజేశానమ్మా! ఏంజేశారో ప్రతీ వాళ్ళకీ తెలిసింది. బల్లదగ్గిరికి కమలవచ్చి కూర్చున్నది లగాయతూ రెప్పవెయ్యకుండా ఆపిల్లని చూడడమే. కడంవాళ్ళ మాటలు మీరు వినిపించుకోనేలేదు. ఆ అమ్మాయికి దాహ

మైతే, మీరు తాగడం—అగ్గానే తొలవకుండా వుచ్చుగుని. ఆపిల్ల ఎదేనా వరిపారేస్తే, అది మీ ప్లేటులో వేసుగున్నారు. సరి, బల్లకింద మీకాళ్లు ఊరుకున్నాయా? మీపాదం పెట్టి ఆపిల్లపాదం తొక్కారు. తొక్కడంలో పరాధ్యానంగా, ఆ ముసిలాడి పాదం మూడుసార్లు అదిమారు. ఆయన, ఏమిటో తెలియక, కుక్కల్ని చచ్చేట్టు కొట్టించాడు. ఇవేనా, అక్కడ చెయ్యవలిసిన చేష్టలూ? నాకు చెమటట్టి, చచ్చి నంతపని జరిగి, ఇవతల ఎప్పుడు పడుదునా అని కూర్చున్నాను.

సీ—సరే. నువ్వు ఇంతగా గోలెకుతున్నావు గనక, ఇకముందు ముందు జాగ్రతగా ఉంటాను, చూడు.

శా—పోదురూ! మీరు జాగ్రతగా ఉంటారు, నే చూస్తాను. రొండూ నిజమే!

(ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు.)

త్రివిక్రమం—(వచ్చి) రహస్యమా?

శా—అబెబ్బే! మీకు రాడి వయినమే మాట్లాడు తున్నాకుండీ!

త్రి—మీకు దయఉండబట్టి! (సీలగిరితో) వీరితో రెండుముక్కలు మాటాడాలి, సెలవా?

సీ—సరే

(త్రివిక్రమం శానయ్యని ఎడమవేపు ఎదటికి తీసు గొస్తాడు)

త్రి—నేను లోపలికి ఎందుకు వెళ్ళొచ్చానో తెలుసా!

శా— తెలియదు, చెప్పండి.

త్రి—మాదొడ్లో, చెట్టు ఓటుంది, తాతల్నాటిది. దానికొమ్మ ఒకటి కొట్టి దాన్లోంచి (అభినయిస్తూ) ఇంత లావుకర్ర చెక్కాను. దాంతో ఇద్దర్ని వీపుమీద ఉతకాలి. అదిచాలా అందంగా. ముళ్ళుముళ్ళుగా, బరువుగాఉంది.

శా—(కొంచెకొంచెం నవ్వుతూ) ఇంతశ్రమా ఎవరి నిమిత్తం?

త్రి—ముందు, నీ నిమిత్తం. తరవాత, ఈవర్తకుడి వేషంలో వచ్చినవాడి నిమిత్తం.

శా—(దీనంగా మొహంపెట్టి) ఏమిటి? వాడు వర్తకుడు కానేకాడూ?

త్రి—ఛీ, నోరుముయ్! వాడేఅన్నాట్ట!— కమలదగ్గిర సెలవు పుచ్చుగుంటూ— చుట్టుపట్ల ఎవరూ వినరనుకుని— "కమల కోసమే వేషంలో వచ్చాను" అని చెప్పాడట, మాదాసీది వింది.

శా—చూశారా, ఎల్లావచ్చిందో! ఈ మాటే నిజం అయితే, వాడుముందు నన్నుదగా చేశాడన్నమాట.

త్రి—ఆమాట ఋజువుచెయ్యి! వాణ్ణి చావగొడదాం! రా!

శా—రండి మరి!...(తనలో) ప్రతీదీ తగలపెడు తూంటే, ఇదే బహుమతీ!

(ఇద్దరూ చెరో కర్రా పుచ్చుగుని, నీలగిరివేపు వెడ తారు.)

త్రి—ఇదేనా పెద్దమనిషితరహా! వేషాలేసి మర్యా దస్తుల్ని వేళాకోళం చేస్తావ్?

శా—వాళ్లబ్బాయిని చూశా నంటావ్, ఎల్లాగో ఇంట్లో ప్రవేశించడానికీ!

త్రి—(నీలగిరిని కొట్టి) అవతలికి పో తక్షణం!

శా—(తనుకూడా నీలగిరినికొట్టి) ఇంకా పోవేంరా! అల్లాచూస్తావేం? శనిలాగ!

నీ-(శానయ్యకేసితిరిగి) అయ్యో!అయ్యో! ఓరిలుచ్ఛా!

శా—దగాచేస్తే ఇంతేశాస్తి!

నీ—ఓరి శుంఠా! పెద్దమనిషిని ఇల్లా!...

శా—హాహా! లేకపోతే నిన్నిప్పుడు కొట్టానంటే మళ్ళీ...వెళ్ళాలి...

త్రి—(శానయ్యతో) చాల్లే! ఆగు! ఇప్పుడునాకు నచ్చింది. నువ్వు లోపలికిరా.

(అని ఎడమకి వెడతాడు.)

శా—వీణ్ణి ఇంకా కొంతదూరం కొట్టివస్తాను. పదండి.

(ఇడివేపు చివరదాకా నీలగిరిని తరిమినట్టు నటించి)

శా—ఓమాట అడుగుతాను కోపంరాదుకద! వీఁ ఎల్లావున్నట్టు!

నీ—ఛీ! తుంటరిపీనుగా! మాటాడొచ్చావె, పైగాను

శా—నాకు మీామీాద కోపం పోయింది.

నీ—నీకు రెట్టుకిరెట్టు బాకీ తీరుస్తాలే!

శా—ఇదంతా మీారే చేతులారా చేసుగున్నారు

నీ—నేనా!

శా—అవును. కమలతో మీారు వాగేటప్పుడు త్రివి క్రమంగారి దాసీది, సంగతిఅంతా విందిట!

నీ—పోనీ అదినాఖర్మం! నీచేత దెబ్బల ప్రాలుద్ధం ఏమిటి నాకు?

శా—నన్నేంచెయ్యమన్నారు? అల్లాచేస్తేగాని, అను మానం నామీాంచి తప్పించుగోలేక పోయాను నేను.

నీ—పోనీ, అల్లాంటప్పుడు నువ్వు నన్ను నిమ్మళంగా నేనా కొట్టకూడదూ!

శా—ఆ త్రివిక్రమంగారు నాదగ్గిరేఉండి చూస్తూంటే నిమ్మళంగా ఎల్లాకొట్టడం? నాబుర్ర తీసెయ్యడూ? అదీగాక, మీారుచేసిన అభావచేష్టల్లో నేపడ్డ పాట్లకి తమకి బహుమతీ ఇవ్వడానికి నాకుదొరికిన అదను ఇదేగదా, నన్నెల్లా ఊరికో మన్నారూ? కిర్రియముక్క, అయిందేదో అయింది. నామీాద

మీరు కనిపెమానుకుంటే, నేను మరో ఉపాయం చెబుతాను. ఈపాటికి మీరు ఆగడ్డం తీసెయ్యండి.

(ఎడమవేపునించి, పనసయ్యా, హంసరాజూ వస్తారు. వస్తూ ఒకరిముఖం ఒకరు చూసుగుని నవ్వుకుంటారు)

ప—ఎవరది! ఓరీ! నీలగిరి! ఆ వేషం ఏమిటి? వీడితో వద్దంటే నువ్వు మానవేం?

శా—ఇదేమిటండి మధ్యా! కమలమ్మగారికోసం ఈయన వేషంమీద వెడితే, త్రివిక్రమంగారు ఈయనకి దేహశుద్ధ చేశారు. కావలిస్తే పిలిచి కనుక్కోండి, నాకు తెలియదు.

ప—నిజమే?

శా—ఒట్టండీ!

ప—అల్లాయితే ఉండు. త్రివిక్రమం! ఇల్లారా!

(ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు)

త్రి—పనసయ్యా! (హంసరాజుకేసి చూసి) ఇదిగో! ఏమిటి విశేషాలు.

ప—నేనూ హంసరాజూ బజారెళ్లాం. అక్కడిసంగతి చెప్పవోయ్!

హ—ఇద్దరు కోయవాళ్లు—ఆడవాళ్లు—ఒకళ్ళని ఒకళ్లు దుమ్మెత్తిపోసు గుంటున్నారు. వాళ్ళది మన్యంట. అందులో ఒకర్తె "గణపతిగారి పిల్లని నేను పెంచుగుంటూఉంటే, నువ్వు

తస్కరించి, ఎక్కడో అమ్మేశావుట" అని రెండోదాన్ని తిట్టింది. తరవాత వాళ్ళు కలియబడి, ఒకర్ని ఒకరు రక్త ప్రవాహాలయేట్లు రక్కుగుని చావుకి సిద్ధం అయారు.

ప—దాన్నిబట్టి ఈకమల నీకూతురేలని మేం స్థిర పర్చుకున్నాం.

త్రి—(అతి సంతోషంతో) నిజమే! నిజమే! అమ్మా!

(ఎడమవేపునించి కమలవస్తుంది)

త్రి—తల్లీ!

క—నాయనా!

త్రి—దేవుడికి మనమీద ఎంత దయ వచ్చిందో చూశావా?

క—వారు చెబుతూండగా, ఇంట్లోంచి విన్నాను.

ప—కమల త్రివిక్రమం కూతురుగనక, మాసీలిగిరి పిల్లని పెళ్ళాడ్డం నాకిష్టమే!

త్రి—నాకూ ఇష్టమే.

క—నాకూను.

నీ—నేచెప్పిందీ ఆమాటే!

శా—నాకు పూర్వంనించీ ఇష్టమే. ఇంతకాలం ఇందు కేనమే మేం యత్నిస్తూంటే, ఇది తప్పన్నారు. గొప్పవారికి ఇష్టం అయితే, తప్పులన్నీ ఒప్పులే.

హా—మరి వివాహయత్నాలు చెయ్యండి. మా హే
లతని చంద్రుడికిస్తున్నాను. ఆ పెళ్ళి ఈవేళ!

శా—అందుకు అభ్యంతర మేమిటి, నన్ను ఏపి
వరించదుగాని! ఏంజేస్తాం! కానీ! నేను ఈవిషయంలో ఎంత
ఆరిందా ఎత్తులు వేస్తొచ్చినా, ఈసంబంధంనాకు అనుమా
గానే ఉండేది, అసంభవం అనిపించేది. అయితేం? ఇంతక
ఘటన !!!

సంపూర్ణము